1

నవతెలంగాణ

సమగ్ర తెలుగు దినపత్రిక

నల్లగొండ

గురువారం | జనవరి 11, 2024 | www.navatelangana.com

తాత్కాలిక మున్సిపల్ చైర్మెన్‌గా అబ్బగోని రమేష్ గౌడ్



నవతెలంగాణ-నల్లగొండ టౌన్

నల్లగొండ మున్సిపల్ తాత్కాలిక చైర్మన్ గా అబ్బ గోని రమేష్ గౌడ్ బుధవారం జిల్లా కేంద్రంలోని మున్సిపల్ కార్యాలయంలో బాధ్యతలు స్వీకరించారు. ఇటీవల జరిగిన అవిశ్వాస తీర్మానంలో బి ఆర్ఎస్ పై కాంగ్రెస్ గెలవడంతో బి ఆర్ఎస్ నుండి అసెంబ్లీ ఎన్నికల సమయంలో కాంగ్రెస్లో చేరిన వైస్ చైర్మన్ అబ్బ గోని రమేష్ గౌడ్ ఇంచార్జ్ చైర్మన్ గా బాధ్యతలు స్వీకరించారు. సందర్భంగా నల్గొండ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గుమ్ముల మోహన్ రెడ్డి, తిప్పర్తి జడ్పీటీసి పాశం రామ్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లు, నల్లగొండ జడ్పీటీసి వంగూరు లక్ష్మయ్య, కౌన్సిలర్లు శాలువాలతో సన్మానించి పుష్పగుచ్చాలు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.

కల్యాణలక్ష్మి, షాది ముబారక్ చెక్కుల పంపిణీ



నవతెలంగాణ-చండూర్

మండలంలో 64 మందికి మంజూరైన కళ్యాణ లక్ష్మి, షాది ముబారక్ చెక్కులను బుధవారం స్థానిక ఆర్డీవో కార్యాలయంలో ఎంపీపీ పల్లె కళ్యాణి, జెడ్పిటిసి కర్నాటి వెంకటేశంలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. బాల్య వివాహాలను నిరోధించడానికి కల్యాణలక్ష్మి షాద్ ముబారక్ వంటి పథకాలు బాగా తోడ్పడుతున్నాయని తెలిపారు. 10 సంవత్సరాల లోపు బాధితులకు పెళ్లి చేసి అనావైతి కనుమరుగైందన్నారు. మున్సిపల్ పట్టణంలో 20 మంది లబ్దిదారులు ఉన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్ పర్సన్ దోటి సుజాత వెంకటేష్, తాసిల్దార్ రవీందర్ రెడ్డి, డిప్యూటీ తహసిల్దార్ వరప్రసాద్, ఎంపీటీసీ పల్లె వెంకన్న, ప్రజా ప్రతినిధులు, సిబ్బంది పాల్గొన్నారు.

తూకంలో మోసం..!

- కిలోకు 100 నుంచి 150 గ్రాముల తరుగు
- ఎలక్ట్రానిక్ కాంటాలతో మరింత దోపిడీ
- నష్టపోతున్న వినియోగదారులు తనిఖీలు చేపట్టని తూనికల, కొలతలశాఖ అధికారులు

ఆహార పదార్థాలు, కూరగాయలు ఇతర సరుకులు కొనుగోలు చేసినప్పుడు కొసరు, మొగ్గు అని అడిగితే వ్యాపారులు కాస్తంత ఎక్కువ తూకం ఇచ్చేవారు. ప్రస్తుతం తక్కెడలు పోయి వాటి స్థానంలో డి జిటల్ కాంటాలు వచ్చాయి. దీంతో పక్కాగా తూకం వేస్తున్నారు. ప్రతీదీ బంగారంలా భావిస్తున్నారు. రాళ్ల కాంటాలతో హెచ్చు తగ్గులు ఉంటాయని ప్రతి ఒక్కరికీ తెలిసిందే. కానీ ఎలక్ట్రానిక్ కాంటాల్లో కూడా వినియోగదారులను ఎక్కువ మోసం చేయవచ్చని జిల్లాలోని కొందరు వ్యా పారులు నిరూపిస్తున్నాయి.



నవతెలంగాణ-నల్లగొండ టౌన్

సాధారణంగా ఘన పదార్థాల ను కిలోలు, గ్రాముల్లో, ద్రవ పదార్థాలను లీటర్లలో కొలుస్తారు. ఘన పదార్థాల కొనుగోలుకు వెళ్తే.. ఎలక్ట్రానిక్ ద్రవ పదార్థాల తూకం మోడ్‌లో ఉంచి తూకం వేస్తున్నారు. కాం టా స్క్రీన్‌పై ఎల్ అనే అక్షరంపై మాత్రం స్టిక్కర్ అతికిస్తున్నారు. వాస్తవానికి కిలో ఘన పదార్థం బరువు 11,000 గ్రాములు ఉండగా, ద్రవ పదార్థం బరువు 850 గ్రాములు మాత్రమే వస్తున్నది. దీంతో కాంటాలో ఆప్షన్‌ను లీటర్ మోడ్‌లోకి మార్చి ఘన పదార్థాల తూకం వేస్తున్నారు. దీంతో స్క్రీన్‌పై కనిపించేది లీటర్ల తూకంపై కొనుగోలు దారులకు కిలోలుగా చూపించి మోసం చేస్తున్నారు.స్క్రీన్‌పై ఎల్ అనే అక్షరంపై కనబడకుండా స్టిక్కర్ వేయడమో..రంగు పూయడమో చేస్తున్నారు. దీంతో వినియోదదారుడు కిలోకు 100 నుంచి 150 గ్రాములు వరకు నష్టపోతున్నారు. నల్లగొండ జిల్లాలోని ఆయాగ్రామాల్లో మాత్రం, చిల్లర దుకాణాలు, చికెన్ షాపులు, కూరగాయల మార్కెట్లపై తూనికల, కొలతల శాఖ అధికారుల పర్యవేక్షణ కొరవడింది. వ్యాపారులు ఇష్టం వచ్చినట్లు తూకాలు వేసి వినియోగదారులను దోచుకుంటున్నారు. తూకంలో తేడా ఉందని వినియోగదాలకు అనుమానం వచ్చినా ఎవరికి ఫిర్యాదు చేయాలో తెలియని పరిస్థితి నెలకొంది. కొన్ని దుకాణాల్లో సీల్ లేకుండానే ఎలక్ట్రానిక్ కాంటాను వి నియోగిస్తున్నారు. మండల కేంద్రాలలో వారానికోసారి ఏర్పాటు చేసే సంతలో అరిగిపోయిన రాళ్ల, మొద్దు కాంటాలు వినియోగిస్తూ మోసాలకు పాల్పడుతున్నారు. ఈ మోసాలు చిల్లర దుకాణాల్లో కొద్ది మేర మాత్ర మే వ్యత్యాసం వస్తుండగా చికెన్ దుకాణాల్లో మాత్రం బారీ తేడాలు ఉంటున్నాయి. గ్రామీణ ప్రాంతాల్లో అవగాహన కల్పించాల్సిన అధికారులు ఆ దిశగా ప్రయత్నాలు చేయడం లేదు. నామ మాత్రపు తనిఖీలతో సరిపెడుతున్నారు. దీం తో వ్యాపారులు చేతివాటం ప్రదర్శిస్తున్నారు.

జిల్లాలో పలు వ్యాపారాల్లో జరుగుతున్న మోసాలకు రహస్యంగా పసిగడుతున్న తూనికలు, కొలతల శాఖ అధికారులు ఎలాంటి ప్రజా ఫిర్యాదు లేకుండా వ్యాపారస్తుల నుంచి నెల వారీ మా ములు వసూలు చేస్తున్నార నే ఆరోపణలు వినిపిస్తున్నా యి. ఒక వస్తువు ఉత్పత్తి కా గానే దాని నాణ్యత బరువు ధరను కచ్చితంగా ముద్రించాలి. అయితే వస్తువు ప్ర మాణాలు బట్టి నియమ ని బంధనలు పాటించేవి సగమైతే సగానికిపైగా మార్కె ట్లో విక్రయానికి సిద్ధంగా ఉన్న వస్తువులపై ఎలాంటి బ రువు ధర నాణ్యత వివరా లు లేకుండా మార్కెట్లో చె లామణి అవుతున్నాయి. అ లా మోసాలు జరుగుతున్న పట్టించుకునే నాథుడే కరువయ్యారు.

ప్రతి ఏటా వ్యాపారులు వాడుతున్న కాంటా తూ కం, రాళ్లను తనిఖీ చేసి అధికారులు ముద్రలు వేయాల్సి ఉంటుంది. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి మండలంలో సాగుతున్న మోసాలను అరికట్టడంతోపాటు ప్రతి మూడు నెలలకోసారి జరిగే జిల్లా,మండల సర్వసభ్య సమావేశాలకు అన్ని ప్రభుత్వ శాఖల అధికారులు హాజరవుతునట్లే తూనికల, కొలతల శాఖ అధికారులు కూడా హాజరు కావాలి. ఆ శాఖ అధికారులు ప్రజలకు తెలియకపోయిన సర్వసభ్య సమావేశాలకు హాజర య్యే ప్రజాప్రతినిధులకైనా తెలుస్తుందని కొందరు వినియోగదారులు అభిప్రాయపడుతున్నారు.



ఆన్‌లైన్ డాటాఎంట్రీనివేగవంతం చేయాలి

- జిల్లా కలెక్టర్ హరిచందన దాసరి

నవతెలంగాణ-నార్కట్‌పల్లి

ప్రజాపాలన గ్రామసభల నుంచి వచ్చిన అభయహస్తం దరఖాస్తుల డేటా ఎంట్రీ ప్రక్రియను వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ హరిచందన దాసరి, అధికారులకు ఆదేశించారు. బుధవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ హేమంత కేశవ్ పాటిల్‌తో కలసి దరఖాస్తుల ఆన్లైన్ డేటా ఎంట్రీ ప్రక్రియను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా ఖచ్చితత్వంతోడేటా ఎంట్రీ చేయాలని సూచించారు. అభయహస్తం గ్యారంటీల కోసం వచ్చిన దరఖాస్తులలో విధిగా ఆధార్ నెంబర్‌ను ఆన్లైన్లో డేటా ఎంట్రీ నమోదు చేయాలన్నారు. గ్యారంటీల వారీగా దరఖాస్తులను వేరు వేరు చేసి కంప్యూటరీకరణ చేస్తున్న విధానాన్ని ఆమెకు అధికారులు వివరించారు. దరఖాస్తులను డేటా ఎంట్రీ చేస్తున్నప్పుడు ఏమైనా సమస్యలు వస్తున్నాయా అని అడిగి తెలుసుకున్నారు. అందుకు డాటా ఎంట్రీ ఆపరేటర్లు కొన్ని దరఖాస్తులలో మొబైల్ నెంబర్లు నమోదు చేయలేదని తెలుపగా, అధికారులు వెంటనే స్పందించి సంబంధిత గ్రామపంచాయతీ సెక్రటరీల ద్వారా వారి ఫోన్ నెంబర్లను సేకరించి నమోదు చేస్తున్నట్లు వివరించారు. ఆన్లైన్ డేటా ఎంట్రీ ప్రక్రియను వేగవంతంగా పూర్తి చేయాలని ఆమె అధికారులను ఆదేశించారు. నార్కట్ పల్లి మండలంలో 16899, దరఖాస్తులు వచ్చినట్లు అధికారులు కలెక్టర్ కు వివరించారు. టీం లీడర్లు విధిగా అభయ హస్తం దరఖాస్తులను దగ్గర ఉండి పర్యవేక్షించి ఎక్కడా తప్పులు దొర్లకుండా పూర్తి చేయాలని ఆమె ఆదేశించారు. ఆన్లైన్ డాటా ఎంట్రీ పూర్తయిన దరఖాస్తులను ట్రంక్ బాక్సులలో లేదా బీరువాలలో భద్రపరచాలని తహశిల్దార్ లను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో నార్కట్ పల్లి మండల ప్రత్యేక అధికారి,మత్స్య శాఖ ఏడి వెంకయ్య, నార్కట్ పల్లి తహశిల్దార్ పద్మ, ఎంపీడీవో గుండెగోని యాదగిరి, గౌడ్ ఎంపీఓ సత్యనారాయణ, కార్యాలయ పర్యవేక్షకుడు ప్రదీప్ పాల్గొన్నారు.

మోడీ ప్రజావ్యతిరేక విధానాలను ఖండించండి

- సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు తుమ్మల వీరారెడ్డి



నవతెలంగాణ-చిట్యాల టౌన్

మోడీ ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను నిరశిస్తూ దేశ వ్యాప్తంగా ప్రజా సంఘాల ఆధ్వర్యంలో చేపట్టే ఆందోళనలకు సీపీఐ(ఎం) మద్దతు ఇస్తుందని ఆ పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు తుమ్మల వీరారెడ్డి అన్నారు. చిట్యాల మండల కేంద్రంలోని స్థానిక మేకల లింగయ్య స్మారక భవనంలో బుధవారం జరిగిన సీపీఐ(ఎం) మండల కమిటీ సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. మతోన్మాద విధానాలతో, ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటు పరం చేస్తూ, రైతు, కార్మిక వ్యతిరేక విధానాలను నిరశిస్తూ ఈ నెల 26 వ తేదీన జిల్లా, మండల కేంద్రాలలో రైతు, వ్యవసాయ కార్మిక సంఘం, సీఐటీయూ ల ఆధ్వర్యంలో ఆందోళన, పోరాటాలు చేయనున్నట్లు తెలిపారు.రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో బిజెపికి ప్రజలు తగిన బుద్ధి చెప్పాలని కోరారు. చిట్యాల, వెలిమినేడు గ్రామాలలోని కాలుష్యం వెదజల్లే యంపియల్ కంపెనీకి అదనపు అనుమతులు ఇవ్వకూడదని డిమాండ్ చేశారు. జిట్ట సరోజ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు జిట్ట నగేష్, అవిశెట్టి శంకరయ్య,మల్లం మహేష్, రూరల్ మండల కార్యదర్శి అరూరి శ్రీను, మండల కమిటీ సభ్యులు శీలా రాజయ్య, ఐతరాజు నర్సింహా,కత్తుల లింగస్వామి, బొబ్బిలి సుధాకర్ రెడ్డి, అక్కెనపల్లి నాగయ్య, కల్లూరి కుమార స్వామి, మేడి సుగుణమ్మ గుడిసె లక్ష్మినారాయణ, నకిరేకంటి రాములు,మాదగోని వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

ఐఎంఏ ఆధ్వర్యంలో సంక్రాంతి సంబరాలు



నవతెలంగాణ-నల్లగొండ టౌన్

సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకొని ఐఎంఏ నీలగిరి అధ్యక్షులు అనితారాణి ఆధ్వర్యంలో బుధవారం జిల్లా కేంద్రంలోని ఐఎంఏ భవనములో సంక్రాంతి సంబరాలు ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా డాక్టర్ అనితరాణి మాట్లాడుతూ సంక్రాంతి అనగానే గొబ్బెమ్మలు, హరిదాసులు, గంగిరెద్దులు, పాడి పంటలు, బోగిమంటలు, కోలాటాలు,పతంగులు, అరిసెలు, బూరెలు, చక్కర కేడీలు, ఇలా రకరకాల వంటలు, ముగ్గులు, రంగురంగుల వస్త్రాలు, కేరింతలు, ఇలా అనేక రకాలుగా కుటుంబీకులు అంతా కూడా కలిసికట్టుగా సంతోషాలతో ఉంటూ పక్కవారిని గౌరవిస్తూ అందరు కలిసిమెలిసిగా చేసుకునే పండుగ అన్నారు. సీనియర్ సర్జన్ డాక్టర్ సురేష్ కుమార్, డాక్టర్ అనిత రాణి మాట్లాడుతూ ఐఎంఏ ఐక్యత కోసం చక్కగా అనేక కార్యక్రమాలు చేస్తున్నారని తెలిపారు. ఐఎంఏ రాష్ట్ర మాజీ ఉపాధ్యక్షులు డాక్టర్ పుల్లారావు మాట్లాడుతూ ప్రతి సంవత్సరం కూడా తాము ఐఎంఏ డాక్టర్స్ అందరిని ఒక తాటి మీదకు తీసుకొచ్చి ప్రతి పండుగను కూడా అందరి పండగలగ జరుపుతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐఎంఏ నీలగిరి కార్యదర్శి డాక్టర్ రమేష్, కోశాధికారి డాక్టర్ రాజేశ్వరి, డాక్టర్లు ఏ వి శ్రీనివాసరావు, విశ్వ జ్యోతి, వినోద్, విజయకుమార్, లీలావతి, అరుంధతి, గుమ్మి శ్రీకాంత్ రెడ్డి, హేమలత, గోపాల్ రెడ్డి, మూర్తి,,సత్య శ్రీ, సురేష్ కుమార్, సుబ్బారావు, గౌరీ శ్రీ, సుధాకర్, డి శ్రీనివాస్, డాక్టర్ విశ్వకర్ రెడ్డి, రితేష్, లావణ్య, వినయ్ రెడ్డి, రాఘవేంద్ర రెడ్డి పాల్గొన్నారు.

కోమటిరెడ్డి కోలుకోవాలని చర్చిలో ప్రత్యేక ప్రార్థనలు



నవతెలంగాణ-నల్గొండ టౌన్

గొంతు నొప్పితో బాధపడుతున్న రాష్ట్ర రోడ్లు, భవనాలు,సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి త్వరగా కోలుకోవాలని కోరుతూ బుధవారం క్రైస్తవులు నల్లగొండలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్, ఏఐసిఎఫ్ ఉమ్మడి నల్గొండ జిల్లా కన్వీనర్ రేకల భద్రాద్రి ఆధ్వర్యంలో పట్టణంలోని రివాంజికల్ చర్చిలో ప్రార్థన చేశారు.ఈ సందర్భంగా రేకల భద్రాద్రి మాట్లాడుతూ గొంతు నొప్పితో అనారోగ్యం పాలైన మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి హైదరాబాదులోని కేశోద హాస్పిటల్ లో చికిత్స పొందుతూ అనంతరం విశ్రాంతి తీసుకుంటున్నాడని పేర్కొన్నారు. దేవుని మహా కృపచేత త్వరగా కోలుకుంటాడని అన్నారు. మంత్రి ఆయురారోగ్యాలతో త్వరగా కోలుకొని ప్రజల మధ్యకు వచ్చి అన్ని వర్గాల ప్రజల సంక్షేమం కోసం కృషి కృషి చేస్తాడని ఆకాంక్షించారు. ఆయన త్వరగా కోలుకోవాలని ప్రత్యేక ప్రార్థనలు చేసినట్లు వెల్లడించారు. పేద ప్రజల సంక్షేమమే మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి ధ్యేయమని తెలిపారు. నిరంతరం పేద ప్రజల సంక్షేమం కోసం పాటుపడే మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డికి ఏసుప్రభు దీవెనలు ఎల్లవేళలా ఉంటాయని అన్నారు.ఈ కార్యక్రమంలో రివాంజికల్ చర్చ్ పాస్టర్ కట్ట మోజెస్, హౌస్ అఫ్ ప్రేయర్ పాస్టర్ తో పలువురు పాస్టర్లు మధుసూదన్, ఎం, డేవిడ్, సల్మాన్ రాజు, విజయ్, ప్రవీణ్, రమేష్,యోవిల్, మెసెక్ ,శ్రీహరి, జాన్, రంజిత్, రఫికా సామెల్, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ వసతులను సద్వినియోగం చేసుకోవాలి: డీటీడీఓ



నవతెలంగాణ-పెద్దవూర

ప్రభుత్వం కల్పిస్తున్న వసతులను, సంక్షేమ పథకాలను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా డీటీడీఓ రాజ్ కుమార్ విద్యార్థులకు సూచించారు. బుధవారం పెద్దవూర మండల కేంద్రంలోని ఆశ్రమ పాఠశాల గిరిజనవసతి గృహాలను ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. ఈసందర్భంగా పాఠశాల, వసతి గృహ రికార్డులను, తరగతి గదులు, భోజన హాలు వంటగదులు, పరిశీలించారు. అనంతరం మాట్లాడుతూ విద్యార్థులకు నాణ్యమైన శిక్షణతోపాటు భోజనం అందించే బాధ్యత వార్డెన్లదేనని పేర్కొన్నారు. భోజనానికి సంబంధించిన రోజువారీ మెనూ సూచిక పాటించాలని సిబ్బందికి సూచించారు. వంట గది పరిశుభ్రతపై ప్రత్యేకంగా దృష్టి పెట్టాలన తెలిపారు. అదేవిధంగా పదవ తరగతి లో అత్యధిక జీపిఏ సాధించే విధంగా ఉపాధ్యాయులు కృషి చేయాలని తెలిపారు. ఆయన వెంట జిల్లా ఏటీ డబ్ల్యూఓ లక్ష్మారెడ్డి, ప్రిన్సిపాల్ బాలాజీ నాయక్, వార్డెన్ బాలకృష్ణ, ఉపాధ్యాయులు శ్రీనివాస్, రాంరెడ్డి, షబ్బీర్, సురేందర్ రెడ్డి, సైదులు, రామయ్య సంధ్య శాంతి,శాహీన్ బేగం, వార్డెన్లు బాలకృష్ణ, సంధ్యరాణి, రమేష్ ఉన్నారు.

ప్రభుత్వ భూమి కబ్జాపై 19న విచారణ

- నోటీసులు జారీ చేసిన తహసీల్దార్
- అధారాలు చూపకపోతే భూమి స్వాధీనం
- అక్రమాలకు పాల్పడితే క్రిమినల్ చర్యలు

నవతెలంగాణ-మిర్యాలగూడ

మిర్యాలగూడ పట్టణంలోని ఇందిరమ్మకాలనీలోని చింతపల్లి శివారులో సర్వే నెం.5లోని ప్రభుత్వ భూమి కబ్జాపై అధికారులు దృష్టి సారించారు. అక్రమార్కుల నుంచి ప్రభుత్వ భూమిని కాపాడే పనిలో నిమగ్నమయ్యారు. ఉన్న భూమిని రికార్డుల్లో అక్రమంగా పెంచి కొందరు ధరణిలో పేరు నమోదు చేయించుకోగా అక్రమాలపై నవతెలంగాణ ఇటీవల కథనంతో వెలుగులోకి తీసుకొచ్చింది. దీనిపై అధికారులు స్పందించి అక్రమాలపై విచారణ చేపట్టారు. సర్వే నెం.5లో ఎంత భూమి ఉంది. వాస్తవానికి ఎంతమందికి అసైన్‌మెంట్ చేశారు. ఎవరెవరూ అనధికారికంగా పేర్లు ఎక్కించుకున్న వివరాలను సేకరించారు. పహనీల ఆధారంగా రికార్డుల్లో ఉన్న 16మందికి నోటీసులు జారీ చేశారు. ప్రభుత్వ భూమి ఎలా సంక్రమించిందో దానికి సంబంధించిన ఆధారాలు, సర్టిఫికెట్లు ఈనెల 19లోపు తహసీల్దార్ కార్యాలయంలో సమర్పించి విచారణకు హాజరు కావాలని నోటీసులు జారీ చేశారు. పూర్తి ఆధారాలను సమర్పించాలని లేనిపక్షంలో ప్రభుత్వ భూమిని తిరిగి స్వాదీన పరుచుకుంటామని, అక్రమాలకు పాల్పడినట్లు తేలినట్లయితే క్రిమినల్ చర్యలు తీసుకుంటామని తహసీల్దార్ హరిబాబు హెచ్చరించారు. ప్రభుత్వ భూమి కొనుగోలు, అమ్మకాలు చట్టవిరుద్ధమని, అలా చేసినట్లయితే చర్యలు తీసుకుంటామని చెప్పారు.

ప్రతి కార్యకర్తనూ కాపాడుకుంటా



- ఎమ్మెల్యే బాలునాయక్

నవతెలంగాణ-దేవరకొండ

కాంగ్రెస్ పార్టీ ప్రతి కార్యకర్తను కంటికి రెప్పలా కాపాడు కుంటానని దేవరకొండ ఎమ్మెల్యే బాలునాయక్ అన్నారు. బుధవారం దేవరకొండ మండలం కమలాపురం గ్రామంలో ఉమ్మడి ముదిగొండ గ్రామాలకు చెందిన కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల ఆధ్వర్యంలో జరిగిన ఆత్మీయ సన్మాన కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో ప్రతి కార్యకర్త పని చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో దేవరకొండ మున్సిపాలిటీ చైర్మన్ అల్లంపల్లి నర్సింహ, ఎంపీపీ జానీ యాదవ్, పీసీసీ సభ్యులు జాల నర్సింహారెడ్డి, దుడిపాల వెనుధర్ రెడ్డి,పార్లమెంట్ కో ఆర్డినేటర్ సిరాజ్ ఖాన్, మాజీ మార్కెట్ చైర్మన్ సంజీవ్ రెడ్డి, సిరందాసు కృష్ణయ్య, మండల పార్టీ అధ్యక్షులు లోకసాని శ్రీధర్ రెడ్డి, నల్లవెల్లి రాజేష్ రెడ్డి, లోకసాని కృష్ణ, వెంకటేశ్వర రావు, వెంకటయ్య గౌడ్, మాజీ మున్సిపాలిటీ చైర్మన్ దేవేందర్, యువజన కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొర్ర రాంసింగ్ నాయక్లి, నియోజకవర్గ అధ్యక్షుడు హరికృష్ణ, పట్టణ అధ్యక్షుడు యునుస్కా, ఎంపీటీసీ జీవన్ రెడ్డి, సర్పంచులు నార్య నాయక్, గోపాల్, జగన్, లోచన్ సింగ్ , సత్యం, కుమార్ పాల్గొన్నారు.

పీఏసీఎస్ చైర్మెన్‌పై నెగ్గిన అవిశ్వాసం



నవతెలంగాణ-చిట్యాలటౌన్

చిట్యాల మండలం వెలిమినేడు పిఎసిఎస్ చైర్మెన్ రుద్రారపు భిక్షంపై బుధవారం ఆ సంఘం డైరెక్టర్లు పెట్టిన అవిశ్వాస తీర్మానం నెగ్గింది. మొత్తం 13 మంది డైరెక్టర్లకు గాను ఒక డైరెక్టర్ మృతి చెందగా చైర్మన్‌గా ఉన్న డైరెక్టర్ రుద్రారపు బిక్షం విదేశీ పర్యటనలో ఉన్నారు. సమావేశానికి 11 మంది డైరెక్టర్లు హాజరుకాగా అవిశ్వాస తీర్మానానికి అనుకూలంగా 11 మంది ఓట్లు వేశారు. దీంతో రుద్రారపు భిక్షం చైర్మెన్ పదవి కోల్పోయారు. నూతన చైర్మన్ ఎన్నికను చేయాల్సి ఉండగా రేపటికి వాయిదా వేస్తున్నట్లు డిసిఓ కిరణ్ కుమార్ ప్రకటించారు. స్థానిక పీఏసీఎస్ వద్ద ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఇద్దరు డిఎస్పీలు పర్యవేక్షించగా నార్కెట్‌పల్లి సీఐ మహేష్ కుమార్‌తో పాటు మరో ముగ్గురు సిఐలు చిట్యాల ఎస్సై ఇరుగు రవి ఆధ్వర్యంలో సుమారు ఐదుగురు ఎస్సైలు ప్రత్యేక పోలీసులు బందోబస్తు నిర్వహించారు.



ఉత్తమ డిపోగా పేరుపొందాలి

- ఎమ్మెల్యే బీఎల్ఆర్

నవతెలంగాణ-మిర్యాలగూడ

ఉత్తమ డిపోగా పేరుపొందాలని ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి అన్నారు. బుధవారం డిపోలో వనభోజన కార్యక్రమం నిర్వహించగా ఆయన పాల్గొని మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రారంభించిన మహాలక్ష్మి పథకం ద్వారా మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం అందుతుందని అందులో ఆర్టీసీ కార్మికుల కృషి ఎంతో ఉందని చెప్పారు. డిపోలలో ఇలాంటి వనభోజనాల కార్యక్రమాలు నిర్వహించడం వల్ల ఉద్యోగులలో ఉత్సాహం పెరగడంతోపాటు వారిలో ఐక్యత ఏర్పడుతుందని చెప్పారు. రాష్ట్రంలోనే మిర్యాలగూడ డిపో ఉత్తమ డిపోగా పేరు ప్రఖ్యాతలు పొందే విధంగా కార్మికులు సిబ్బంది కృషి చేయాలని దానికి తమ సహకారం ఎప్పుడూ ఉంటుందని తెలిపారు. అనంతరం ప్రశంస పత్రాలు అందజేశారు ఈ కార్యక్రమంలో డిపో మేనేజర్ పాల్ సిబ్బంది ఉన్నారు.

స్కానింగ్ సెంటర్ ఎదుట నిరసన

- ప్రైమ్ స్కాన్ సెంటర్ తప్పుడు రిపోర్ట్ ఇచ్చారంటూ ఆరోపణ
- రిపోర్టులతో స్కానింగ్ సెంటర్ ముందు నిరసన



నవతెలంగాణ-నల్గొండటౌన్

జిల్లా కేంద్రంలోని పెద్దబండ సమీపానికి చెందిన శక్తి అనే యువకుడు తనకు కడుపులో గ్యాస్ సమస్యతో బాధపడుతూ పట్టణంలోని సాయి శ్రీనివాస్ హాస్పిటల్‌కు నవంబర్ నెలలో సంప్రదించాడు. ఆ ఆస్పత్రి డాక్టర్ స్కానింగ్ చేసుకోవలసిందిగా ప్రైమ్ స్కానింగ్ సెంటర్‌కు రిఫర్ చేశాడు. అపెండెక్స్ ఉన్నట్లుగా ప్రైమ్ స్కానింగ్ సెంటర్ నిర్ధారణ చేసి రిపోర్టు అందజేశారు. ఆ రిపోర్టును తీసుకొని డాక్టర్ కి అందజేశాడు. రిపోర్టు పరిశీలించిన ఆ డాక్టర్ ఆపరేషన్ చేయాలని సూచించాడు. అనుమానం వచ్చిన పేషంటుకు వెంటనే అపూర్వ స్కానింగ్ సెంటర్లో మరొక స్కానింగ్ తీయించుకున్నాడు. ఆ రిపోర్టులో అపెండెక్స్ లేదని తెలిపోయింది. దీంతో కంగుతున్న పేషెంట్ మరో మారు డిసెంబర్ నెలలో హైదరాబాదులో స్కానింగ్ చేయించుకుంటే కడుపులో ఎటువంటి ప్రాబ్లం లేదని తేలిపోయింది. జబ్బు లేకపోయినా జబ్బు ఉందంటూ తప్పుడు రిపోర్ట్ ఇచ్చి తనను భయభ్రాంతులకు గురిచేసిన ప్రైమ్ స్కానింగ్ సెంటర్‌పై చర్యలు తీసుకోవాలని ఆ యువకుడు బుధవారం జిల్లా కేంద్రంలో ప్రైమ్ స్కానింగ్ సెంటర్ వద్ద ఆందోళన వ్యక్తం చేశారు. తప్పుడు రిజల్ట్‌తో ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతూ అక్రమంగా సంపాదనకు తెర తీస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.

మేము తప్పుడు స్కానింగ్ రిపోర్టు ఇవ్వలేదు: డాక్టర్ ప్రభాకర్ రెడ్డి (స్కానింగ్ సెంటర్)

తాము శక్తి అనే వ్యక్తికి తప్పుడు స్కానింగ్ రిపోర్టు ఇవ్వలేదని డా. ప్రభాకర్ రెడ్డి తెలిపారు. బాధితుని పొత్తికడుపులో కుడి భాగాన 14 ఎంఎం నీటి బుడగ ఉందని, దానిని అపెండెక్స్‌గా గుర్తించి రిపోర్టు అందజేసినట్టు తెలిపారు. మరోసారి కూడా స్కానింగ్ సెంటర్‌కు వస్తే సిబిపి టెస్ట్ చేయించుకోవాలని సూచించినట్టు తెలిపారు. నెలరోజుల తర్వాత స్కానింగ్ సెంటర్‌కు వచ్చి తాము తప్పుడు రిపోర్ట్ ఇచ్చామంటూ బాధితుడు నష్టపరిహారం కింద డబ్బులు చెల్లించాలని డిమాండ్ చేస్తున్నాడని తెలిపారు.

ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు నగదు అందజేత



నవతెలంగాణ-కొండమల్లేపల్లి

గణిత దినోత్సవం సందర్భంగా స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో డిసెంబర్ 22 వ తేదీన మ్యాథమెటిక్స్ ఉపాధ్యాయులు, ఉపాధ్యాయులు 6 నుంచి 10వ తరగతి విద్యార్థినీ విద్యార్థులకు నిర్వహించినటువంటి సమగ్ర అవగాహన పోటీ పరీక్ష లో పాఠశాలకు చెందిన కొంతమంది విద్యార్థినీ, విద్యార్థులు ప్రతిభ కనబరచడంతో పాఠశాల మ్యాథమెటిక్స్ సీనియర్ ఉపాధ్యాయులు అయినటువంటి కొలనుపాక శ్రీపతి రావు గారు తన సొంత నిధుల నుంచి మొదటి బహుమతి బొడ్డుపల్లి. స్పందనకు 1000 రూపాయలు, ద్వితీయ బహుమతి బి. పవన్ కు 500 రూపాయలు మరో ఆరుగురు విద్యార్థులకు 100 రూపాయల చొప్పున నగదును బహుమతిగా అందజేశారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు సిహెచ్ శ్రీనివాసులు, ఉపాధ్యాయులు విద్యార్థులను అభినందించారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఎబినేజర్, సూర్య, సైదా నాయక్, నాగేంద్రమ్మ లోక్యానాయక్, లక్ష్మయ్య, కే వెంకటేశ్వర్లు, జనార్దన్ రెడ్డి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
సూర్యాపేట
గురువారం | జనవరి 11. 2023 | www.navatelangana.com

ఉపసర్పంచ్‌పై నెగ్గిన అవిశ్వాసం

నవతెలంగాణ-మఠంపల్లి

మండలంలోని వరదాపురం ఉపసర్పంచ్‌పై పెట్టిన అవిశ్వాస తీర్మానం నెగ్గింది.బుధవారం ఆర్డీఓ జగదీశ్వర్‌రెడ్డి ఆధ్వర్యంలో గ్రామపంచాయతీలో నిర్వహించిన అవిశ్వాసతీర్మానంలో ఐదుగురు వార్డు సభ్యులు,సర్పంచ్ మొత్తం ఆరుగురు సభ్యులు హాజరై ఉపసర్పంచ్ అవిశ్వాస తీర్మానం పై చేతులు ఎత్తి ఉప సర్పంచ్‌ను పదవి నుండి తొలగించాలని తీర్మానించారు.ఈ కార్యక్రమంలో తహసీల్దార్ మంగ, ఎంపీఓ ఆంజనేయులు, పంచాయతీ కార్యదర్శులు మహేశ్,సైదులు పాల్గొన్నారు.



పకడ్బందీగా డాటా ఎంట్రీ చేయాలి: జెడ్పీ సీఈఓ సురేష్

నవతెలంగాణ-పెన్‌పహాడ్

ప్రజాపాలన దరఖాస్తులను పకడ్బందీగా డేటా ఎంట్రీ చేయాలని జెడ్పీ సీఈఓ సురేష్ అన్నారు.మండలకేంద్రంలోని ఎంపీడీఓ,సెర్ప్, తహసీల్దార్ కార్యాలయాల్లో కొనసాగుతున్న ఎంట్రీ కార్యక్రమాన్ని బుధవారం ఆయన పరిశీలించి మాట్లాడారు దరఖాస్తుదారుల వివరాలను తప్పులు లేకుండా ఎంట్రీ చేయాలని, డేటాఎంట్రీ ప్రక్రియను స్థానిక అధికారులు ఎప్పటి కప్పుడు పర్యవేక్షించాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఇన్‌చార్జి ఎంపీడీఓ బాణాల శ్రీనివాస్, డిప్యూటీ తహసీల్దార్ లాలునాయక్, ఎంపీఓ నరేష్, ఏపీఎం అజయ్‌నాయక్, ఏఓ కృష్ణసందీప్, ఏపీఓ రవి పాల్గొన్నారు.



మున్సిపల్ చైర్‌పర్సన్, వైస్‌చైర్మెన్లపై అవిశ్వాసం

- తీర్మానం నోటీసు ఇచ్చిన బీఆర్ఎస్, కాంగ్రెస్ కౌన్సిలర్లు
- పుర చైర్మెన్ గిరిపై కన్ను
- అవిశ్వాసం కోసం కసరత్తులు
- చక్రం తిప్పుతున్న అధికార, ప్రతిపక్ష కౌన్సిలర్లు,
- అంతర్గతంగా చర్చలు

నవతెలంగాణ-సూర్యాపేట

రాష్ట్రం లో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడటంతో ఇక్కడి రాజకీయ సమీకరణాలు రోజు రోజుకూ మారుతున్నాయి.ఇందులో భాగంగానే జిల్లా కేంద్రంలో పలువురు అధికార, ప్రతిపక్ష పార్టీలకు చెందిన కౌన్సిలర్లు పురపీఠంపై కన్ను వేశారు.ఈ క్రమంలో చైర్మెన్ గిరిని దక్కించుకునేందుకు తెరవెనుక ప్రయత్నాలు ముమ్మరం చేస్తున్నారు.ఇందుకుగాను బీఆర్ఎస్‌కు చెందిన చైర్‌పర్సన్ పెరుమాళ్ళ అన్నపూర్ణ, వైస్‌చైర్మెన్ పుట్ట కిషోర్‌లపై అవిశ్వాసం పెట్టడానికి గాను 32 మంది కౌన్సిలర్ల సంతకాలతో కూడిన అవిశ్వాస తీర్మాన నోటీసులను కాంగ్రెస్ కౌన్సిలర్ కక్కిరేణి శ్రీనివాస్, బీఆర్ఎస్ కౌన్సిలర్లు గౌరయ్య,ధరావత్ రవి బుధవారం కలెక్టరేట్‌లో కలెక్టర్ వెంకట్రావుకు అందజేశారు.దీంతో అవిశ్వాసంపై జిల్లాలో చర్చనీయాంశంగా మారింది.ఈ నేపథ్యంలో ప్రధానంగా బి.ఆర్.యస్ పార్టీకి చెందిన 31 వ వార్డు కౌన్సిలర్ కొండపల్లి నిఖిల దిలీప్‌రెడ్డి చైర్మెన్ రేసులో ఉన్నారు.ఆమె భర్త దిలీప్‌రెడ్డి ఈ మేరకు తోటి కౌన్సిలర్లతో అంతర్గతంగా చర్చలు జరిపి మద్దతు దారులను హైదరాబాద్‌కు తరలించినట్లుగా తెలుస్తోంది. స్వపక్షంలోనే కొందరూ విపక్షంగా మారి అవిశ్వాసానికి తెర లేపడంతో పాటు కాంగ్రెస్ కౌన్సిలర్లతో జత కట్టడంతో చర్చనీయాంశంగా మారింది.ఇదిలావుండగా కాంగ్రెస్ నుండి మున్సిపల్ ఫ్లోర్‌లీడర్ కక్కిరేణి శ్రీనివాస్‌కు వైస్‌చైర్మెన్ పదవి ఇస్తున్నట్లు ప్రచారం నడుస్తోంది. ఇదిగాక కాంగ్రెస్‌కు చెందిన కౌన్సిలర్ పోలగాని కవిత బాలుగౌడ్ కూడా వైస్‌చైర్మెన్ రేసులో వున్నారని ఆమెకు నలుగురు కౌన్సిలర్లు మద్దతు ఇస్తున్నట్లు సమాచారం.ఇదిగాక టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పటేల్ రమేశ్‌రెడ్డి వర్గానికి చెందిన కౌన్సిలర్ ఒకరు కూడా వైస్‌చైర్మెన్ పదవిని ఆశిస్తున్నారు.ఈ నేపథ్యంలో మెజార్టీ కౌన్సిలర్లను తీసుకొని ఎవరికి వారు క్యాంపులకు వెళ్ళేందుకు సిద్ధపడుతున్నట్టు సమాచారం.చైర్మెన్‌పై అవిశ్వాసం పెట్టాలంటే 32 మంది కౌన్సిలర్ల మద్దతు అవసరం ఉంటుంది. 50 శాతం మంది కంటే ఎక్కువ కౌన్సిలర్ల మద్దతు ఉంటేనే అవిశ్వాసానికి ఛాన్స్ ఉంటుంది. కాగా ప్రస్తుతం బీఆర్ఎస్ కు 30 మంది కౌన్సిలర్లు ఉండగా కాంగ్రెస్‌కు 9 మంది, బీజేపీకి 4,బీఎస్పీకి నలుగురు కౌన్సిలర్లు ఉన్న విషయం తెల్సిందే.మరి ఈ నేపథ్యంలో అవిశ్వాసం పెట్టాలంటే తగినంత మెజార్టీ అవసరం ఉంటుంది.ఇందుకు తప్పనిసరిగా ప్రతి పక్ష కౌన్సిలర్ల మద్దతు అవసరం ఉంటుంది. మరి ఈ నేపథ్యంలో అవిశ్వాసంపై ముమ్ముందు ఎలాంటి పరిణామాలు చోటు చేసుకుంటాయో వేచిచూడాలి.







ఎమ్మెల్యేకు శుభాకాంక్షలు తెలిపిన సీపీఐ(ఎం) నాయకులు

నవతెలంగాణ-తుంగతుర్తి

మలిదశ ఉద్యమ నాయకుడు,కార్మికుల సమస్యలు తెలిసిన వ్యక్తిగా, మాతోపాటు ప్రజల పక్షాన నిలబడి,అసెంబ్లీలో సీఎం,మంత్రుల దృష్టికి తీసుకువెళ్లి కార్మికుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ బుధవారం సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున్‌రెడ్డి స్థానిక శాసనసభ్యులు మందుల సామేలును వారి నివాసంలో కలిసి శుభాకాంక్షలు తెలిపారు.శాలువాతో సన్మానించారు. ఈ మేరకు రాష్ట్రంలో అధికారంలో ఉన్న గత బీఆర్ఎస్ ప్రభుత్వం అన్ని రంగాల్లో పనిచేస్తున్న కార్మికుల సమస్యలను డిమాండ్లను నెరవేర్చాలని అనేక ఆందోళన పోరాటాలను సమ్మెలు చేసినప్పటికీ స్పందించలేదని విమర్శించారు.నియోజకవర్గంలోని అధ్వానంగా ఉన్న రోడ్లకు వెంటనే మరమ్మతులు చేయించాలన్నారు. నియోజకవర్గ కేంద్రంలో డిగ్రీ కళాశాలను అన్ని మండల కేంద్రాలలో ప్రభుత్వ జూనియర్ కళాశాలలో నిర్మించి అన్ని గ్రామాలకు బస్సు వసతులు కల్పించాలని కోరారు. పైరవీలకు తావులేకుండా పార్టీలకు, కులమతాలకతీతంగా ఆరు గ్యారెంటీ పథకాలను అర్హులకు అందేలా చేయాలని కోరారు.గ్రామపంచాయతీ కార్మికులను, మున్సిపల్ కార్మికులను,ఆశా వర్కర్లను,అంగన్వాడీ ఉద్యోగుల, మధ్యాహ్న భోజన కార్మికుల,హమాలీ కార్మికుల,ఇతర రంగాలలో పనిచేస్తున్న కార్మికులకు ఉద్యోగులకు వేతనాల పెంపు,పని భద్రత, ఇన్సూరెన్స్ ఇతర సంక్షేమ పథకాలు అమలు చేయాలని కాంగ్రెస్ ప్రభుత్వం పై ఆశపెట్టుకొని ఎదురుచూస్తున్నారని తెలిపారు.ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు కొలిశెట్టి యాదగిరిరావు, జిల్లాకమిటీసభ్యులు బుర్ర శ్రీనివాస్,కందాల శంకర్‌రెడ్డి,పులుసు సత్యం,మండల కార్యదర్శులు వజ్జె శ్రీనివాస్,గుమ్మడవెల్లి ఉప్పలయ్య తదితరులు పాల్గొన్నారు.

విశ్రాంత ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి కృషి

- కోదాడ ఎమ్మెల్యే పద్మావతిరెడ్డి

నవతెలంగాణ-కోదాడరూరల్

విశ్రాంత ఉద్యోగులు ఎటువంటి సమస్యలు ఉన్న తన దృష్టికి తీసుకొస్తే తప్పనిసరిగా పరిష్కరిస్తానని ఎమ్మెల్యే పద్మావతిరెడ్డి అన్నారు.బుధవారం పట్టణంలోని స్థానిక పెన్షనర్స్‌భవనంలో ఎమ్మెల్యేగా ఎన్నికైన సందర్భంగా జరిగిన ఆత్మీయ సన్మాన కార్యక్రమంలో ఆమె మాట్లాడారు.రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు కావడంతో పాటు కోదాడలో తాను అత్యధిక మెజారిటీతో గెలిచేందుకు విశ్రాంతఉద్యోగులు చేసిన సహకారం మరువలేనిదన్నారు. పెన్షనర్లకు ఎన్నికల్లో ఇచ్చిన హామీలు తప్పనిసరిగా అమలు చేస్తామన్నారు. పట్టణంలోని సీనియర్ సిటిజన్స్ కొరకు వృద్ధాశ్రమం ఏర్పాటు చేస్తానని హామీ ఇచ్చారు.ఈ సందర్భంగా రాష్ట్ర ఉపాధ్యక్షులు రావెళ్ల సీతారామయ్య పెన్షనర్లు ఎదుర్కొంటున్న పలు సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకువెళ్లారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యేను శాలువా, మెమెంటో, పూలబొకేతో ఘనంగా సన్మానించారు.అనంతరం జాతీయ పెన్షనర్ల దినోత్సవం సందర్భంగా నకార విగ్రహానికి పూలమాలలేసి నివాళులర్పించారు.పెన్షనర్లను సన్మానించారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు రావెళ్ల. సీతారామయ్య, కోదాడ యూనిట్ అసోసియేట్ ప్రెసిడెంట్ మల్లెంపల్లివెంకటేశ్వరరావు, చింతకుంట్ల లక్ష్మీ నారాయణరెడ్డి, ముత్తవరపు పాండురంగారావు, వంగవీటి రామారావు, పారాసీతయ్య, స్థానిక కౌన్సిలర్ కోల్లా ప్రసన్నలక్ష్మీకోటిరెడ్డి, సెక్రెటరీ లక్ష్మీనర్సయ్య, సుదర్శన్‌రెడ్డి, బొల్లు రాంబాబు, విద్యాసాగర్, వరప్రసాదరావు, హమీద్‌ఖాన్,గడ్డం నర్సయ్య,రఘువరప్రసాద్, భ్రమరాంబ,శోభారాణి తదితరులు పాల్గొన్నారు.



12 నుండి 15వ తేదీ వరకు..

రాష్ట్ర స్థాయి కబడ్డీ, కోలాటం పోటీలు

- ప్రారంభించనున్న కోదాడ ఎమ్మెల్యేపద్మావతి

నవతెలంగాణ-హుజూర్‌నగర్‌రూరల్

హుజూర్‌నగర్ మండలం లింగగిరి గ్రామంలో సంక్రాంతి పండుగ సందర్భంగా రాష్ట్ర స్థాయి కబడ్డీ, కోలాటం పోటీలు నిర్వహిస్తున్నట్టు సంక్రాంతి సంబురాల కన్వీనర్ మహ్మద్ నిజాముద్దీన్ బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ నెల 12 నుండి 15వ తేదీ వరకు నిర్వహించనున్న ఈ క్రీడలను జయప్రదం చేయాలని కోరారు. కబడ్డీ (పురుషులు) ప్రథమ బహుమతి రూ.30,116, ద్వితీయ బహుమతి రూ.25,116, తృతీయ బహుమతి రూ.20,116,చతుర్థ బహుమతి రూ.15,116 ఇవ్వనున్నట్టు తెలిపారు. కోలాటం (మహిళలు) ప్రథమ బహుమతి రూ.25,116, ద్వితీయ బహుమతి రూ. 20,116, తృతీయ బహుమతి రూ.15,116 చతుర్థ బహుమతి రూ.10,116 ఇవ్వనున్నట్టు తెలిపారు.కబడ్డీ ఎంట్రీఫీజు రూ.500 చెల్లించాలని కోరారు. వీటితో పాటు గ్రామ స్థాయిలో ముగ్గులపోటీలు, తాడులాగుట, క్యారమ్స్, చెస్, లక్కీ సర్కిల్, పాసింగ్ బాల్, క్విజ్ తదితర క్రీడా పోటీలు నిర్వహించనున్నట్టు పేర్కొన్నారు. ప్రతి క్రీడలోనూ ఆకర్షణీ యమైన బహుమతులు ఇవ్వనున్నట్లు తెలిపారు. ముగ్గుల పోటీలో పాల్గొన్న ప్రతి మహిళకు కన్సోలేషన్ బహుమతులు కూడా ఇవ్వనున్నట్టు తెలిపారు. ఈ సందర్భంగా రక్తదాన శిబిరం నిర్వహిస్తామన్నారు.క్రీడల ప్రారంభానికి కోదాడ శాసన సభ్యులు నలమాద పద్మావతి హాజరుకానున్నట్లు తెలిపారు. మరిన్ని వివరాల కోసం 9440523625, 9347032756, 9908 267842 ఈ నెంబర్లను సంప్రదించాలని కోరారు.



పెన్‌పహాడ్ డిప్యూటీ తహసీల్దార్‌గా ధరావత్ లాలు

నవతెలంగాణ-పెన్‌పహాడ్

పెన్‌పహాడ్ డిప్యూటీ తహసీల్దార్‌గా ధరావత్ లాలు శనివారం బాధ్యతలు చేపట్టారు. కాగా ఎలక్షన్ డిప్యూటీ తహసీల్దార్‌గా బాధ్యతలు నిర్వహిస్తున్న లాలు మండల డిప్యూటీ తహసీల్దార్‌గా బదిలీ అయ్యారు.కాగా గతంలో మండల డిప్యూటీ తహసీల్దార్‌గా పనిచేసిన పద్మ నార్కట్‌పల్లి తహసీల్దార్‌గా విధులు నిర్వహిస్తున్నారు.





ఆదమరిస్తే అంతే....!

- రోడ్డుకు సమీపంలో విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్లు

నవతెలంగాణ-పెన్‌పహాడ్

మండలంలోని పలు గ్రామాల్లో విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్‌లు ప్రమాదకరంగా మారాయి.రోడ్ల వెంట తక్కువ ఎత్తులో రహదారికి అతి సమీపంలో వీటిని ఏర్పాటు చేశారు.వాటి చుట్టూ దట్టంగా కంపచెట్లు పెరిగాయి. ఏమాత్రం ఆద మరిచినా ప్రమాదం సంభవించి ప్రాణాలు కోల్పోయే ప్రమాదం ఉంది.వాటి చుట్టూ రక్షణ కంచె ఏర్పాటు చేయక పోవడంతో గ్రామస్తులు, వాహనదారులు భయ భ్రాంతులకు గురవుతున్నారు.మండలంలోని గాజుల మల్కాపురం నుండి చిన్న గారకుంటకు వెళ్లే ఆర్అండ్‌బీ రోడ్డుకు మూలమలుపులలో విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్లను అధికారులు ఏర్పాటు చేశారు.వివిధ గ్రామాలలో పలుసోట్ల మూలమలుపు వద్ద ఏర్పాటు చేయడంతో వివిధ వాహనాలు రాకపోకలు సాగించిన సమయంలో ప్రమాదానికి గురయ్యే అవకాశం ఉంది. మండలంలోని గ్రామాల్లో రోడ్ల పక్కన నియంత్రికల ఏర్పాటుతో మూగజీవాలకు ఇబ్బందులు కలగనున్నాయి.వాటి పక్కన పచ్చిగడ్డి ఉండడంతో మేత కోసం పశువులు, ఇతర జంతువులు వెళ్లి మృత్యువాత పడిన ఘటనలు ఉన్నాయి.ఇప్పటికైనా సంబంధిత అధికారులు ట్రాన్స్‌ఫార్మర్ల వద్ద రక్షణ కంచె ఏర్పాటు చేయాలని పలువురు కోరుతున్నారు.

14న మండలస్థాయి ముగ్గుల పోటీలు

నవతెలంగాణ-చిలుకూరు

ఈనెల 14న చిలుకూరు మండల స్థాయి ముగ్గులపోటీలు నిర్వహిస్తున్నట్లు సంక్రాంతి ఫౌండేషన్ కమిటీ బుధవారం తెలిపారు.పోటీలను కోదాడ ఎమ్మెల్యే ఉత్తమ్‌పద్మావతి ప్రారంభిస్తారన్నారు.పోటీల్లో గెలుపొందిన వారికి ప్రథమ బహుమతి మిక్సర్‌గ్రైండర్,ద్వితీయ బహుమతి టేబుల్‌ఫ్యాన్,తృతీయ బహుమతి ప్రెజర్‌కుక్కర్, చతుర్థి బహుమతి స్టౌ, పంచమ బహుమతి కుక్కువేర్‌సెట్, ఆరో బహుమతి నాన్‌స్టిక్ కడాయి, మిగతా వారికి కన్సోలేషన్ బహుమతులు ఉంటాయన్నారు.తుది నిర్ణయం కమిటీ వారిదేనన్నారు.



భర్త వేధింపులు తాళలేక భార్య ఆత్మహత్య

నవతెలంగాణ-కోదాడరూరల్

భర్త వేధింపులు తాళలేక వివాహిత ఉరేసుకుని ఆత్మహత్య చేసుకున్న సంఘటన పట్టణంలోని పాత పోస్టాఫీస్ వీధిలో బుధవారం చోటు చసుకుంది. ఎస్సై యాదవేందర్‌రెడ్డి తెలిపిన వివరాలు ప్రకారం.. రమావత్ దుర్గ(30)ఆ వీధిలో రెడీమేడ్ వస్త్ర దుకాణాన్ని నడుపుతుంది. ఆమె భర్త రాజు నిత్యం ఆమెను అనుమానించి వేధింపులకు గురి చేస్తుండడంతో తాళలేకు బుధవారం దుకాణంలో ఉరివేసుకొని ఆత్మహత్యకు పాల్పడింది.మృతురాలికి కుమారుడు ఉన్నాడు.భర్త వేధింపుల వల్లే ఆత్మహత్య చేసుకుందని బంధువులు ఆరోపిస్తున్నారు.మృతురాలి తండ్రి డి.బావ్‌సింగ్ ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.



బోర్డులు పెట్టి.. వసతులు మరిచి..

నవతెలంగాణ-పెన్‌పహాడ్

పెన్‌పహాడ్ మండలంలో తెలంగాణ క్రీడమైదానాలు బోర్డులకే పరిమితమయ్యాయి.కొన్ని గ్రామాల్లో మైదానాలు లేకపోవడం ఉన్నచోట వసతులను కల్పించకపోవడంతో గ్రామపంచాయతీలకు పంపిణీ చేసిన క్రీడా వస్తువులను సంచుల్లోనే ఉంచి మూలన పడేశారు.మండలంలో 29 గ్రామపంచాయతీలు ఉండగా గ్రామపంచాయతీలో తెలంగాణ క్రీడా ప్రాంగణాలు గుర్తించి బోర్డులు పెట్టారు.బోర్డులు పెట్టిన క్రీడాప్రాంగణాలలో ఎక్కడా వసతులు కల్పించడం లేదు .ప్రవేశద్వారానికి బోర్డులు ఏర్పాటు చేసి వదిలేశారు.తెలంగాణ క్రీడామైదానం బోర్డులు పెట్టడం విశేషం.ఇప్పటికైనా సంబంధిత అధికారులు తెలంగాణ క్రీడామైదానాల్లో వసతులు కల్పించాలని యువకులు, విద్యార్థులు, అధికారులను కోరుతున్నారు.

13న సంక్రాంతి క్రీడలు

నవతెలంగాణ-మఠంపల్లి

మండలంలోని యాతవాకిళ్లలో ఈనెల 13 నుండి సంక్రాంతి క్రీడలు నిర్వహిస్తున్నట్టు బీఆర్ఎస్ సీనియర్ నాయకులు, మాజీ సర్పంచ్ కోలాహలం కృష్ణంరాజు ,సర్పంచ్ కోలాహలం లక్ష్మీనర్సింహారాజులు తెలిపారు.బుధవారం వారు విలేకర్లతో మాట్లాడారు.ఈపోటీలను మాజీ ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి ప్రారంభిస్తారన్నారు.క్రికెట్ పోటీలు నిర్వహిస్తున్నట్టు తెలిపారు.పోటీలలో క్రీడాకారులు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.ఈ సమావేశంలో బీసీ సెల్ మండల కన్వీనర్ యల్లావుల నాగయ్యయాదవ్, కొత్తూరు వెంకన్న,బైరి శ్రీను, కుర్రి కాశయ్య, తదితరులు పాల్గొన్నారు.



మృతుని కుటుంబానికి బియ్యం అందజేత

నవతెలంగాణ-నూతనకల్

ఇటీవల మండల పరిధిలోని ఎడవెల్లి గ్రామానికి చెందిన చెవుల రాములు అనారోగ్యంతో మృతి చెందాడు.బుధవారం తుంగతుర్తి మాజీ శాసనసభ సభ్యులు కాదరికిశోర్‌కుమార్ ఆదేశానుసారం తుంగతుర్తి వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ గాజుల తిరుమలరావు మృతుని చిత్రపటానికి పూలమాలలేసి ఘన నివాళులర్పించారు.కుటుంబ సభ్యులను పరామర్శించి క్వింటా బియ్యం అందజేశారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కొచ్చెర్లబాబు, మాజీ రైతుబంధు కోఆర్డినేటర్ తూముల వెంకటేశ్వరరావు, గ్రామశాఖ అధ్యక్షులు బొడ్డువెంకన్న,వార్డుసభ్యుడు బయ్య లింగయ్య, నాయకులు నక్కవెంకన్న, మల్లెబోయిన ప్రవీణ్, గాజుల అమృతయ్య, గాజుల ఆంధ్రయ్య, గాజుల సోమయ్య, గాజుల జానయ్య గాజులస్టాలిన్,గాజుల రమేష్, కట్ట దేవేందర్, బొడ్డుసూరయ్య, బొడ్డుకృష్ణ, వనం గంగయ్య , గాజోనిగంగయ్య, కట్ట కృష్ణ, యేనిగెతలకృష్ణ, బొప్పని ఎల్లయ్య, బొజ్జవెంకన్న, కొరివి యాకయ్య, తదితరులు పాల్గొన్నారు.

మహాన్యాసపూర్వక రుద్రాభిషేకం

నవతెలంగాణ-చివ్వెంల

మార్గశిరమాస శివరాత్రి సందర్భంగా బుధవారం శ్రీఉండ్రుగొండ లక్ష్మీనరసింహస్వామి ఆలయ ప్రాగణములో కొలువైయున్న శ్రీఉమామహేశ్వర స్వామివారికి బ్రహ్మశ్రీ మనోహరశర్మ ఆధ్వర్యంలో శాస్రోక్తంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో శ్రీఉండ్రుగొండ లక్ష్మీనర్సింహస్వామి ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.



అక్షింతలు పంపిణీ

నవతెలంగాణ-చివ్వెంల

అయోధ్య శ్రీరామ జన్మభూమి నుండి అక్షింతలు తమ గ్రామానికి రావడం ఎంతో అదృష్టంగా భావిస్తున్నామని చివ్వెంల గ్రామస్తులు అన్నారు.అయోధ్య నుండి వచ్చిన అక్షింతలు,శ్రీరామ చిత్రపటాలు, కరపత్రాలను మండలకేంద్రంలోని శ్రీఆంజనేయస్వామి దేవాలయంలో బుధవారం ప్రత్యేకపూజలు నిర్వహించారు.అనంతరం విశ్వహిందూ పరిషత్ ధర్మ ప్రసార్ ఆధ్వర్యంలో జై శ్రీరామ్ నామ స్మరణతో గ్రామంలోని ఇటింటికి అక్షింతలు,శ్రీరామ చిత్రపటాలు, కరపత్రాలను పంపిణీ చేశారు.ఈకార్యక్రమంలో కటకం లోకేష్,యాదగిరి,జైలొసింగ్, మిర్యాల గోవిందరెడ్డి,రాములు,యల్క నర్సిరెడ్డి, శిగ సురేష్, సుశీల,విజయ, శిగ పద్మ, నర్మద,ఉమా, వరమ్మ, విమల,కాంతమ్మ, ప్రమీల,సునిత,వెంటక రాములు,సుభద్ర,శ్రీలత, కవిత,ఉదయశ్రీ పాల్గొన్నారు.



ఎల్‌ఓసీ చెక్కు అందజేత

నవతెలంగాణ -వలిగొండరూరల్



మండలంలోని అరూర్ కు చెందిన బుర్ర రమేష్ ఇటీవల అనారోగ్యానికి గురి కావడంతో ఆయనకు అత్యవసర చికిత్స నిమిత్తం ఆసుపత్రి బిల్లుల సహాయార్థం ముఖ్యమంత్రి సహాయనిధికి నుండి మంజూరైన రూ.2 లక్షలా 50 వేల విలువగల చెక్కును స్థానిక శాసన సభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి బుధవారం బాధిత కుటుంబానికి అందజేశారు. ఈ కార్యక్రమంలో డీసీసీ ఉపాధ్యక్షులు వాకిటి అనంత రెడ్డి, బుర్ర నర్సింహా, వెలిమినేటి సురేష్ తదితరులు పాల్గొన్నారు.

మృతుల కుటుంబాలకు ఆర్థిక సహాయం

నవతెలంగాణ -వలిగొండ రూరల్

మండలంలోని అరూర్‌కు చెందిన బోగారం ఊశయ్య, బోగారం ఎల్లయ్య అనారోగ్యంతో మృతి చెందడంతో వారికి అదే గ్రామానికి చెందిన బీజేపీ జిల్లా నాయకులు సిఎస్ రెడ్డి సౌజన్యంతో 5 వేల చొప్పున ఆర్థిక సాయాన్ని బుధవారం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆవుల బిక్షపతి, కాలేరు రాం చెందర్, ప్రమోద్ కుమార్, బోగారం రాం దాసు, మల్లయ్య, నారాయణ, మల్లేశం తదితరులు పాల్గొన్నారు.



లబ్దిదారులకు సకాలంలో పథకాలు అమలయ్యేలా కృషి చేయాలి

- ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య

నవతెలంగాణ -భువనగిరిరూరల్

లబ్దిదారులకు సకాలంలో పథకాలు అమలయ్యేలా అధికారులు కృషి చేయాలని ఆలేరు నియోజక వర్గ అభివృద్ధిలో భాగస్వామ్యులు కావాలని ప్రభుత్వ విప్, ఆలేరు శాసనసభ్యులు బీర్ల ఐలయ్య అధికారులకు సూచించారు. బుధవారం కలెక్టరేటు కాన్ఫరెన్స్ హాలులో ఆలేరు నియోజకవర్గానికి సంబంధించి సాగునీటి పథకాలపై ఆయన జిల్లా పరిషత్ చైర్మెన్ ఎలిమినేటి సందీప్ రెడ్డి, జిల్లా కలెక్టర్ హనుమంతు కే జెండగే లతో కలిసి కాళేశ్వరం ప్రాజెక్టు బస్వాపూర్ రిజర్వాయర్, ప్యాకేజీ 14, 15, ప్యాకేజీ 16 కాలువలు, బునాదిగాని కాలువ పనుల పురోగతి, వాటికి సంబంధించిన భూసేకరణ వివరాలను నీటి పారుదల శాఖ, ఆర్ అండ్ బీ, పంచాయతీరాజ్ శాఖ, వైటిడిఏ అధికారులతో సమీక్షించారు. రిజర్వాయర్, కెనాల్ పనులకు సంబంధించిన భూసేకరణ పనుల పట్ల తగు సూచనలు చేసారు. ప్రతి అధికారి కూడా ప్రజలకోసం పనిచేయాలని, ప్రభుత్వం చేపట్టిన పథకాలు ప్రజలకు ప్రకాలంలో చేరేలా ప్రభుత్వ పథకాలు ప్రజలకు అందే విధంగా వారిని అవగాహన పరచాలని, అభివృద్ధి పనులు త్వరితగతిన పూర్తి అయ్యేలా చూడాలని, ఆలేరు నియోజక వర్గ అభివృద్ధిలో భాగస్వాములు కావాలని అన్నారు. ఆలేరు నియోజక వర్గానికి పది విద్యుత్ సబ్‌స్టేషన్స్ మంజూరయ్యాయని, వాటికి స్థల సేకరణ చేయాలని సూచించారు. అనంతరం జిల్లా కలెక్టర్ హనుమంతు కే జెండగే మాట్లాడుతూ ప్రాధాన్యతాక్రమంలో నీటిపారుదల, చెరువులు, చెక్ డ్యాములు, రోడ్లు పనులకు సంబంధించి ప్రణాళికలు సమర్పించాలని, విద్యుత్ సబ్ స్టేషన్లకు కావాల్సిన స్థల సేకరణ రేపటి లోగా పూర్తిచేయాలని తహసీల్దార్లను ఆదేశించారు. బునాది గాని కాలువ పెండింగ్ పనుల అంచనా ప్రతిపాదనలను, నృసింహ సాగర్ ముంపు గ్రామాలైన లాప్యా నాయక్ తండా, చౌక్ల తండాలకు సంబందించిన భూసేకరణకు, ఆర్ అండ్‌ఆర్ కు సంబందించిన నిధులు అవసరమని అధికారులు ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ దృష్టికి తీసుకువచ్చారు. ఈ సమీక్షా సమావేశంలో జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ భాస్కరరావు, జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ వీరారెడ్డి, ఆర్డీఓఅమరేందర్, నీటిపారుదల శాఖ ఎస్‌ఈ శ్రీనివాస్, రోడ్లు భవనాల శాఖ ఎస్ఈ శంకరయ్య, పంచాయతీరాజ్ ఈఈ వెంకటేశ్వర్లు, స్పెషల్ డిప్యూటీ కలెక్టరు నాగలక్ష్మి, ఇంజనీరింగ్ శాఖల అధికారులు, తహసీల్దార్లు పాల్గొన్నారు.





రైతాంగానికి ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలి

- రైతు సంఘం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు మేక అశోక్ రెడ్డి ,బాలరాజు గౌడ్

నవతెలంగాణ-చౌటుప్పల్ రూరల్

కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టో హామీలను అమలు చేయాలని తెలంగాణ రైతు సంఘం జిల్లా అధ్యక్ష,కార్యదర్శులు మేక అశోక్‌రెడ్డి, బాలరాజుగౌడ్ డిమాండ్ చేశారు.చౌటుప్పల్ మండలం పంతంగి గ్రామంలో మంగళవారం రైతు సంఘం సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ప్రారంభించారు.అనంతరం చౌటుప్పల్ పట్టణ కేంద్రంలో జరిగిన జిల్లా కమిటీ సమావేశంలో మాట్లాడుతూ వ్యవసాయ రంగం నీటిపారుదల రంగానికి సంబంధించిన అంశాలు ఎన్నికల మేనిఫెస్టోలో ప్రధానంగా ఉన్నాయని గుర్తు చేశారు. కాంగ్రెస్ అధికారంలోకి రాగానే 2 లక్షలు రుణమాఫీ చేస్తామని, 3 లక్షల రుణం ఇస్తామని, కౌలు రైతులతో సహా ఎకరాకు 15 వేల రూపాయలు రైతు భరోసాగా ఇస్తామని హామీనిచ్చిందన్నారు. పంటల బీమా పథకంతో పాటు నకిలీ విత్తనాలు క్రిమిసంహారక మందుల వ్యాపారం చేసే వారిపై పీడీ యాక్ట్‌తో పాటు ఆస్తులు జప్తు చేస్తామని ప్రకటించారని , దీంతో పాటు అనేక హామీలను ఇచ్చారని వెంటనే వాటిని అమలు చేయాలని డిమాండ్ చేశారు. రైతు బీమా 59 ఏండ్ల నుండి 75 ఏండ్లకు పెంచాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కమిటీ సభ్యులు మంగ నరసింహులు,బూరుగు కృష్ణారెడ్డి,చీరిక అలివేలు,నూకల భాస్కర్ రెడ్డి, బబ్బురి పోశెట్టి,దొడ యాదిరెడ్డి,చిరిక సంజీవరెడ్డి, తుమ్మల నర్సిరెడ్డి,పొట్ట శీను తదితరులు పాల్గొన్నారు.



డాటా ఎంట్రీని సకాలంలో పూర్తయ్యేలా చూడాలి

- జెడ్పీ సీఈఓ సిహెచ్.కృష్ణారెడ్డి

నవతెలంగాణ- ఆలేరుటౌన్

ఆరు గ్యారంటీ పథకాలకు సంబంధించి దరఖాస్తుల డాటా ఎంట్రీని సకాలంలో పూర్తయ్యేలా చూడాలని జెడ్పీసీఈఓ సిహెచ్.కృష్ణారెడ్డి అన్నారు. స్థానిక ఎంపీడీవో,తహసిల్దార్ కార్యాలయాలను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. కంప్యూటర్లో డాటా ఎంట్రీ ప్రక్రియను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డేటా ఎంట్రీ చేస్తున్న క్రమంలో ఎలాంటి పొరపాట్లకు తావివ్వకుండా చూసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ శ్రీనివాస్ రెడ్డి , ఎంపీడీఓ జ్ఞానప్రకాష్ రావు , ఎంపిఓ శ్రీ సలీం , కార్యాలయ అధికారి వెంకటరమణ, పంచాయతీ సెక్రటరీలు పాల్గొన్నారు.



పీఆర్‌టీయూ క్యాలెండర్ ఆవిష్కరణ

నవతెలంగాణ-గుండాల

పీఆర్‌టీయూ టీఎస్ గుండాల మండల శాఖ నూతన క్యాలెండర్ ని జిల్లా విద్యాధికారి కే .నారాయణరెడ్డి, ఆ సంఘం అసోసియేట్ రాష్ట్ర అధ్యక్షులు తీపిరెడ్డి గోపాల్ రెడ్డి బుధవారం ఆవిష్కరించారు.ఈకార్యక్రమంలో పీఆర్టీయు టీఎస్ గుండాల మండల అధ్యక్షులు జంపాల రాజు,అసోసియేట్ అధ్యక్షులు ఐతరాజు గిరివర్ధన్,జిల్లా ఉపాధ్యక్షులు అండెం శ్రీనివాస్ రెడ్డి,పురుగుల రాములు,జిల్లా కార్యదర్శి గంధం శ్రీధర్,కూరెల్ల ఎల్లయ్య,మండల కార్యదర్శి కూరెల్ల రవి,చిత్తరంజన్,కార్యవర్గ సభ్యులు గొడుగు బాలరాజు తదితరులు పాల్గొన్నారు.

డీటీఎఫ్ క్యాలెండర్ ఆవిష్కరణ

నవతెలంగాణ -ఆలేరుటౌన్

ఆలేరు పట్టణంలోని జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాలలో బుధవారం డీటీఎఫ్ క్యాలెండర్‌ను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా జిల్లా నాయకుడు హరినాథ్ రెడ్డి రెడ్డి మాట్లాడుతూ ఉపాధ్యాయుల సమస్యలను ప్రభుత్వం త్వరగా పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు హరినాథ్ రెడ్డి, శేఖర్, డీటీఫ్ ఆలేరు అధ్యక్షులు నాగరాజు, కే సునీత తదితరులు పాల్గొన్నారు.

ముగ్గుల పోటీలు

నవ తెలంగాణ- రాజాపేట

సంక్రాంతి సంబరాలలో భాగంగా బీజేపీ మహిళా మోర్చా ఆధ్వర్యంలో ఆ పార్టీ జిల్లా అధ్యక్షులు పివి. శ్యామ్ సుందర్ రావు ఫౌండేషన్ సౌజన్యంతో మండలం కేంద్రంలోని గ్రామపంచాయతీ వద్ద బుధవారం ముగ్గుల పోటీలు నిర్వహించారు. ఉత్తమ ప్రతిభ కనబరిచిన గడియారాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు శ్యాంసుందర్‌రావు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు దాసరి మల్లేశం, పడాల శ్రీనివాస్, వట్టిపల్లి శ్రీనివాస్ గౌడ్, పోతిశెట్టి రవీందర్, జిల్లా ఉపాధ్యక్షుడు ఊట్కూరి అశోక్ గౌడ్, స్థానిక ఎంపిటిసి దాచేపల్లి రాజు, మండలఅధ్యక్షులు కాయితి బాల్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి గవల సిద్దేశ్వర్, తదితరులు పాల్గొన్నారు.



ఆర్థిక సాయం అందజేత

నవతెలంగాణ -యాదగిరిగుట్ట రూరల్

పట్టణంలోని మూడో వార్డులో ఇటీవలమరణించిన గౌటి ప్రమీల కుటుంబాన్ని బుధవారం బీఆర్ఎస్ పట్టణ సెక్రటరీ జనరల్ పాపట్ల నరహరి పరామర్శించారు. రూ.5వేల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ నాయకులు గౌటి సదానందం, మోత్కుపల్లి భాస్కర్, బూడిద స్వామి, గౌటి రాములు, గౌటి గణేష్ తదితరులు పాల్గొన్నారు.

నేడు ఒడ్డే ఓబన్న జయంతి

నవతెలంగాణ- భువనగిరిరూరల్

ఈ నెల 11న ఒడ్డె ఓబన్న జయంతి సందర్భంగా ఉదయం 10.30 గంటలకు జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో జయంతి వేడుకలు నిర్వహించనున్నట్టు జిల్లా కలెక్టర్ హనుమంత్ కె జెండగే బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమానికి బీసీకుల సంఘ నాయకులు, అధికారులు, అనధికారులు హాజరు కావాలని కోరారు.

ఎంపీడీఓ కార్యాలయంలో అదనపు కలెక్టర్ తనిఖీ

నవతెలంగాణ-రాజాపేట

మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయం సమావేశ మందిరంలో కొనసాగుతున్న ప్రజాపాలన దరఖాస్తుల కంప్యూటరీకరణను బుధవారం జిల్లా అడిషనల్ కలెక్టర్ వీరారెడ్డి ఆకస్మికనంగా సందర్శించారు. ఈ సందర్భంగా ఎంపీ ఓ దినకర్ ద్వారా వివరాలు అడిగి తెలుసుకున్నారు. మొత్తం 13,536 దరఖాస్తులు వచ్చినట్లు ఇప్పటివరకు 7000 వరకు దరఖాస్తులను కంప్యూటర్ ఈ కరణ చేసినట్లు చెప్పారు. నిర్వహణ పట్ల, పనితీరు పట్ల ఆయన సంతోషం వ్యక్తం చేసి ఎంపీవో దినకర్ ను అభినందించారు. జిల్లా అధికారుల ఆదేశాలు బేఖాతరు చేస్తూ కంప్యూటరీ కరణకు హాజరు కాని వారిపై చర్యలు తీసుకోవాలన్నారు. ఈనెల 17వ, తేదీలోగా పూర్తి దరఖాస్తులు ఆన్లైన్ చేయాలని ఆయన తెలిపారు.



మూతపడ్డ హాస్టళ్లను కొనసాగించాలని వినతి

నవతెలంగాణ- రాజాపేట

మండలంలో మూతపడ్డ హాస్టళ్లను కొనసాగించి పేద విద్యార్థులు చదువు కొనసాగేలా చర్యలు తీసుకోవాలని కోరుతూ కాంగ్రెస్ ఆధ్వర్యంలో బుధవారం కలెక్టర్ హనుమంతు కె జెండగేకు వినతిపత్రం అందజేశారు. రాజపేట మండలంలోని పారుపల్లి గ్రామంలో సాంఘిక సంక్షేమ గృహం, రఘునాథపురంలోని గృహం, రాజపేట పట్టణంలోని బాలికల వసతి గృహాలు ఖాళీగా ఉన్నాయని తెలిపారు. వీటిని ప్రభుత్వపరంగా ఏదో విధంగా వాడకంలోకి తేవాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాజపేట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నమిల మహేందర్ గౌడ్, పారుపల్లి మాజీ సర్పంచి బక్కయ్య, మండల యువజన శాఖ అధ్యక్షులు ఇంజ నరేష్, బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జూకంటి ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.



రైతులు సాంకేతిక పరిజ్ఞానం అందిపుచ్చుకోవాలి



- నాబార్డు తెలంగాణ చీఫ్ జనరల్ మేనేజర్ సుశీల

నవతెలంగాణ-బొమ్మలరామారం

సాంకేతిక పరిజ్ఞానం రైతులుఅందుపుచ్చుకోవాలని నాబార్డు తెలంగాణ చీఫ్ జనరల్ మేనేజర్ చింతల సుశీల అన్నారు.బుధవారం బొమ్మలరామారం మండలం సోలిపేట గ్రామంలోని ధీశాలి మహిళా రైతు ఉత్పత్తిదారుల కంపెనీలో ఏర్పాటు చేసిన వ్యవసాయంలో మేలైన యాజమాన్య పద్ధతులు అనబడు శిక్షణ కార్యక్రమానికి హాజరయ్యారు. అనంతరం ఆయన మాట్లాడుతూ దేశంలోగల 1.4 బిలియన్ జనాభాతో పాటు ప్రపంచానికి ఆహారాన్ని అందించగల సత్తా భారత దేశానికి ఉందని,రైతు ఉత్పత్తిదారుల సంఘం ఏర్పడక ముందు, ఏర్పడిన తరువాత రైతులలో గణనీయమైన మార్పులు గమనిస్తున్నామని,ఈ మార్పు కొనసాగించాలంటే రైతులందరు సంఘటీతమై సాంకేతిక పరిజ్ఞానమును వినియోగించుకొనుటలో ముందంజలో ఉండాలని అన్నారు.నాబార్డు స్థాపించుటలో ముఖ్య ఉద్దేశము వ్యవసాయం,గ్రామీణ అభివృద్ధితో పాటు,అనేక కార్యక్రమాలలో రైతుల భాగస్వామ్యాన్ని పెంపొందించటమేనని తెలిపారు.ప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయం ద్వారా వివిధ సాంకేతిక పద్ధతులను రైతులు చెరువులోకి తీసుకోవటానికి నాబార్డు ప్రోత్సహిస్తుందని, క్షేత్ర ప్రదర్శనలో మహిళ రైతు అనుభవం చాలా సంతోషపరిచిందని అన్నారు.ఒక మహిళగా ధీశాలి రైతు ఉత్పత్తిదారుల సంఘం భాగస్వాయంతో జరుగుతున్న ఈ కార్యక్రమము రైతులు సాంకేతిక పరిజ్ఞనమును తమ పొలాలలో వినియోగించుకొని, ఉత్పాదకను పెంచుకొని, రైతు ఉత్పత్తిదారుల సంఘమును అభివృద్ధి చేయాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో నాబార్డు యాదాద్రి జిల్లా అధికారి వినయ్ కుమార్ ,ప్రాజెక్టు రూపకర్త డా.మధు బాబు, గ్రామీణ మహిళ మండలి అధ్యక్షురాలు విజయ లక్ష్మి,నాబార్డు అధికారులు శ్వేత సింగ్, .సత్యనారాయణ పాల్గొన్నారు.

ఆదర్శ పాఠశాలలో సైన్స్‌ఫెయిర్



నవతెలంగాణ- సంస్థాన్ నారాయణపురం

మండల కేంద్రంలోని మోడల్ స్కూల్ (ఆదర్శ పాఠశాల)లో విద్యార్థులు బుధవారం సైన్స్ ఫెయిర్ నిర్వహించారు.ఈ సందర్భంగా విద్యార్థినీ విద్యార్థులు తయారుచేసిన ప్రాజెక్టులను ప్రదర్శించారు.ఈ సైన్స్ ఫెయిర్ కార్యక్రమాన్ని స్థానిక ఎంపీపీ గుత్త ఉమాదేవి,సర్పంచ్ శికిలమెట్ల శ్రీహరి, ఎంపీటీసీ బచ్చనగోని గాలయ్య లతో కలిసి ప్రారంభించారు.పాఠశాల విద్యార్థులు తయారుచేసిన ప్రాజెక్టులను పరిశీలించేందుకు మండలంలోని వివిధ పాఠశాలలకు చెందిన విద్యార్థినీ ,విద్యార్థులు ఉపాధ్యాయులు వచ్చారు. ప్రతిబ కనబరిచిన విద్యార్థులను పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఆశీర్వాదంతో పాటు పాఠశాల సిబ్బంది అభినందించారు. ఎంపీపీ గుత్తా ఉమాదేవి,సర్పంచ్ శ్రీహరి, ఎంపీటీసీ గాలయ్య మాట్లాడుతూ విద్యార్థుల్లో దాగి ఉన్న ప్రతిభను వెలికి తీసేందుకు సైన్స్ ఫెయిర్ కార్యక్రమం ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు.

గౌస్ నగర్‌లో అన్నదానం

నవతెలంగాణ -భువనగిరిరూరల్

భువనగిరి మండలం గౌస్‌నగర్‌లో మాస శివరాత్రి సందర్భంగా పంచ తనయ రామలింగేశ్వర స్వామి శివాలయంలో బుధవారం శివ స్వాముల బృందం ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా భగత్ యూత్ మాజీ అధ్యక్షులు పాక జహంగీర్ యాదవ్ మాట్లాడుతూ గౌస్ నగర్ గ్రామ పెద్దల సహకారంతో ప్రతి నెలలో మాస శివరాత్రి సందర్భంగా అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో శివ స్వాముల బృందం సభ్యులు భూషబోయిన నరసింహ యాదవ్, రాగిరి బాలరాజు గౌడ్, నల్ల మాస ప్రసాద్ గౌడ్, పాక మహేష్ యాదవ్, భూషబోయిన మహేష్ యాదవ్, నల్లమసు మహేందర్, రాగిర్ బాలకృష్ణ, గ్రామస్తులు పాక శ్రీకాంత్, భూష బోయిన సాయి, గడసందుల సత్తయ్య ప్రజలు పాల్గొన్నారు.





ప్రజలకు ప్రభుత్వానికి వారధిగా నవతెలంగాణ

- ఎంపీడీవో జ్ఞాన ప్రకాష్ రావు

నవతెలంగాణ -ఆలేరుటౌన్

ప్రజలకు,ప్రభుత్వానికి నవతెలంగాణ దినపత్రిక వారధిగా పనిచేస్తుందని ఎంపీడీవో పి.జ్ఞాన ప్రకాష్ రావు అన్నారు. ఆలేరు ఎంపీడీవో కార్యాలయంలో బుధవారం నవ తెలంగాణ దినపత్రిక రిపోర్టర్ యేలుగల కుమారస్వామి తో కలిసి నూతన సంవత్సర క్యాలెండర్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అట్టడుగు వర్గాల ప్రజల సమస్యల పరిష్కారం కోసం అధికారులను, ప్రజాప్రతినిధులను అనుసంధానం చేస్తూ కృషి చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ సలీం, సుపరింటెండెంట్ వెంకటరమణ, గ్రామపంచాయతీ కార్యదర్శులు కొలనుపాక రామకృష్ణ, కంది గడ్డ తండ, సర్వర్ నాయక్,గోలనుకొండ కనకరాజు, సిబ్బంది పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి గౌటె ఫౌండేషన్ సహాయం

నవతెలంగాణ -రాజపేట

పట్టణ కేంద్రానికి చెందిన సీత రుక్కమ్మ కుటుంబానికి ఇటీవల అనారోగ్యంతో మృతి చెందింది. వారి కుటుంబానికి బుధవారం గౌటే ఫౌండేషన్ ఆధ్వర్యంలో 50 కిలోల బియ్యం అందజేసి పరామర్శించారు. ఈ కార్యక్రమంలో గౌటే పద్మ లక్ష్మణ్, రేగు శ్రీశైలం, రామ్ గొల్ల శీను, పెద్దోళ్ల ప్రభాకర్, పొట్టబత్తిని వెంకటేష్, వరిమడ్ల కనకయ్య, భరత్, బాబు, అరుణ్, పొట్టబద్దుని భద్రయ్య, గుర్రం బాబు, నరహరి, చుంచు నారాయణ, ఆడెపు శేఖర్, నకినాల ఉపేందర్, చిరంజీవులు, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

ఏఐసీసీ ఇన్‌చార్జి దీపదాస్‌ను కలిసిన డాక్టర్ నగేష్

నవతెలంగాణ- ఆలేరుటౌన్



తెలంగాణ కాంగ్రెస్ పార్టీ కార్యాలయం హైదరాబాద్ గాంధీభవన్ వద్ద కాంగ్రెస్ రాష్ట్ర ఏఐసీసీ ఇన్‌చార్జిగా నియమితులైన దీపా దాస్ మున్షిని బుధవారం ఆలేరు మాజీ శాసనసభ్యులు డాక్టర్ కుడుదుల నగేష్ కలిశారు. మర్యాదపూర్వకంగా కలిసి, పుష్పగుచ్చం అందజేసి శుభాకాంక్షలు, అభినందనలు తెలిపారు. రానున్న పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా పలు అంశాలపై చర్చించారు. ఈ కార్యక్రమంలో ఖైరతాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రోహిన్ రెడ్డి పాల్గొన్నారు.



ఆర్థిక సహాయం అందజేసిన పెయింటర్లు

నవతెలంగాణ -తుర్కపల్లి

మండలంలో తిరుమలాపురం గ్రామానికీ చెందిన పబ్బోజ్ చంద్రమౌళి అనారోగ్యంతో మృతిచెందగా బుధవారం దశదినకర్మకు పెయింటర్ జనరల్ సెక్రెటరీ ఉట్కూరు సంతోష్ గౌడ్ ఆధ్వర్యంలో పలువురు పెయింటర్లు రూ.7500 ఆర్థిక సహాయం మృతుని కుటుంబానికి బియ్యం అందజేశారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించారు.ఈ కార్యక్రమంలో పెయింటర్ సభ్యులు వెంకటేష్, శ్రీను,హుస్సేన్, శ్రీశైలం, పవన్, శ్రీధర్, సందీప్ ,కరుణాకర్ ,వంశీ, మనీ, భాను, వేణు, పెయింట్ షాప్ వనిత్, మహేష్ ,నర్సింలు ,సాయి, మధు, బబ్లు, కోశాధికారి శ్రీశైలం, తదితరులు పాల్గొన్నారు.



అనాథలకు అండగా ఉండాలి

- సామాజిక ఉద్యమ నాయకులు కొడారి వెంకటేష్, ధరణికోట నర్సింహ

నవతెలంగాణ - భువనగిరి

సమాజంలోని అనాథలకు ,అంగవైకల్యం గల వారికి అండగా ఉండి, మనోధైర్యాన్ని కలిగించాలని సామాజిక ఉద్యమ నాయకులు కొడారి వెంకటేష్, ధరణికోట నర్సింహ అన్నారు. బుధవారం వంగపల్లి లోని అమ్మఒడి అనాదశ్రమంలో వికలాంగుల పరిరక్షణ కమిటీ జిల్లా డైరెక్టర్ మచ్చ ఉపేందర్ గౌడ్ 42 వ పుట్టినరోజు సందర్భంగా కేక్ కట్ చేసి, పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సామాజిక స్పృహ కలిగిన ప్రతి ఒక్కరూ తమ తమ పుట్టినరోజు, పెళ్లిరోజు వేడుకలను అనాదశ్రమాల్లో, వృద్ధాశ్రమంలో జరుపుకోవాలని వారు కోరారు. ఎన్నో వ్యయ ప్రయాసలకు ఓర్చి అనాథ ఆశ్రమం నిర్వహించడం అభినందనీయమన్నారు.ఈ కార్యక్రమంలో ఆశ్రమ నిర్వాహకులు జెల్లా శంకర్, నాయకులు జాగిల్లపురం అయిలయ్య, ఇంజ పద్మ, కాటపల్లి రజిత, బి. ఉదయ్ కుమార్ పాల్గొన్నారు.

చిన్నారిని ఆశీర్వదించిన కంకణాల వెంకట్ రెడ్డి



నవతెలంగాణ-చింతపల్లి

చింతపల్లి మండలం నసర్లపల్లి గ్రామానికి చెందిన కనకటి ప్రశాంతి సురేష్ యాదవ్‌ల కుమారుడు బాలగంగాధర్ తిలక్ యాదవ్ మొదటి పుట్టిన రోజు వేడుకలో బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు కంకణాల వెంకట్ రెడ్డి హాజరై చిరంజీవిని ఆశీర్వాదించారు. ఆయన వెంట నసర్లపల్లి గ్రామ మాజీ యం.పి.టి.సి యాదగిరి, గొల్లపల్లి గ్రామ ఉప సర్పంచ్ నక్కనమోని ప్రేమలత పరమేష్, పంచాయతీ కార్యదర్శి బాలు యాదవ్, గుణమోని కొండల్ యాదవ్, బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

కృష్ణమ్మ ఒడికి చేరిన బుడిగ ఊషమ్మ అస్థికలు

నవతెలంగాణ-పెద్దవూర



నవతెలంగాణ స్టేట్ బ్యూరో, టిడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బుడిగ బసవ పున్నయ్య మాతృ మూర్తి ఊషమ్మ అస్థికలు కృష్ణమ్మ వడికి చేరాయి. ఇటీవల మరణించిన తమ మాతృమూర్తి ఉషమ్మ అస్థికలను ఆమె తనయులు బుధవారం నాగార్జున సాగర్‌లోని పవిత్ర కృష్ణానదిలో శివాలయం ఘాట్ వద్ద బుధవారం నిమజ్జనం చేశారు. తమ మాతృమూర్తి బుడిగా ఊషమ్మ ఆత్మ పునీతత్వానికి, మోక్షం, ఉత్తమ గతుల ప్రాప్తికి గాను ఈ కార్యాన్ని పూర్తిచేశారు. గతేడాది దిశంబర్ 30వ తేదీన ఊషమ్మ మృతి చెందారు. అనంతరం పవిత్ర కృష్ణానదిలో పుణ్య స్నానాలు ఆచరించారు.

దోపిడీకి వ్యతిరేకంగా పోరాటాలు నిర్వహించేది కమ్యూనిస్టు పార్టీలే

- సీపీఐ(ఎం) కేంద్రకమిటీ సభ్యులు జి.నాగయ్య

నవతెలంగాణ-చౌటుప్పల్

పెట్టుబడిదారులు చేస్తున్న దోపిడీకి వ్యతిరేకంగా పోరాటాలు నిర్వహించేది కమ్యూనిస్టులు మాత్రమేనని సీపీఐ(ఎం) కేంద్రకమిటీ సభ్యులు జి.నాగయ్య అన్నారు. బుధవారం యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ మున్సిపల్ కేంద్రంలోని జయశ్రీ ఫంక్షన్‌హాల్‌లో రెండో రోజు నిర్వహించిన సీపీఐ(ఎం) రాజకీయ శిక్షణ తరగతుల్లో ఆయన పార్టీ నిర్మాణం, పని పద్ధతుల అంశంపై బోధించారు. దోపిడీ ఉన్న సమాజంలో వర్గాలు ఏర్పడుతాయన్నారు. కమ్యూనిస్టు పార్టీలు సమసమాజం కోరుకుంటున్నాయన్నారు. దోపిడీ లేని సమాజాన్ని కమ్యూనిస్టు పార్టీలు కోరుకుంటాయన్నారు. పెట్టుబడిదారి సంస్థ ఏర్పడి 400 సంవత్సరాలైందన్నారు. దేశంలో కోట్లాది మంది నిరుద్యోగ యువత ఉందన్నారు. రోజురోజుకు ఆకలిచావులు పెరిగిపోతున్నాయన్నారు. అన్ని వర్గాల్లో కార్మికవర్గం విప్లవక వర్గమన్నారు. బూర్జువాపార్టీలు దోపిడీదారులకు అనుకూలంగా ఉంటాయన్నారు. కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ ప్రజల మధ్య మత వైషమ్యాలు సృష్టించి రాజకీయ లబ్ధిపొందాలని చూస్తుందన్నారు.



గడిచిన పదేళ్ల కాలంలో ప్రభుత్వరంగ సంస్థలను బీజేపీ అమ్మేసిందన్నారు. దేశ సంపదను అదాని, అంబానీలకు దోచిపెడుతుందన్నారు. కార్పొరేట్లకు నాయకత్వం వహించేదే బూర్జువా పార్టీలన్నారు. దేశంలో మతం పేరుతో రాజకీయం చేస్తుంది బీజేపీ అన్నారు. కార్మికవర్గానికి రాజకీయ సాధనే కమ్యూనిస్టు పార్టీ అన్నారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం కమ్యూనిస్టులు పోరాటాలు నిర్వహించాలని సూచించారు. మతోన్మాదాన్ని నిలువరించగలిగే శక్తి ఎర్రజెండాకే ఉందన్నారు. అయోధ్యలో రాముని పేరుతో బీజేపీ దేశవ్యాప్తంగా మతం చుట్టూ తిరిగే రాజకీయాలకు తెరలేపుతుందన్నారు. గ్రామగ్రామాన బీజేపీ చేస్తున్న కుట్రలను బయటపెట్టాలన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్‌పార్టీ ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన ఆరు గ్యారంటీల స్కీమ్‌ను తక్షణమే అమలుచేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ జిల్లా కార్యదర్శి ఎమ్‌డి.జహంగీర్, రాష్ట్రకమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహ, బట్టుపల్లి అనురాధ, జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు మాటూరి బాలరాజు, కల్లూరి మల్లేశం, దోనూరి నర్సిరెడ్డి, మేక అశోక్‌రెడ్డి, మంగ నర్సింహులు, దాసరి పాండు, జిల్లాకమిటీ సభ్యులు బూర్గు కృష్ణారెడ్డి, ఎమ్‌డి.పాషా, బండారు నర్సింహ, గంగదేవి సైదులు, అవ్వారు రామేశ్వరి, ఆనగంటి వెంకటేశం, సీపీఐ(ఎం) మున్సిపల్ ఫ్లోర్‌లీడర్ గోపగోని లక్ష్మణ్, సర్పంచ్ బూర్గు చంద్రకళ, ఎంపీటీసీ చెన్నబోయిన వెంకటేశం, నాయకులు దండ అరుణ్‌కుమార్, తడక మోహన్, గోశిక కరుణాకర్, ఉష్కాగుల రమేష్, రాగీరు కృష్ణయ్య, ఉష్కాగుల శ్రీను, బత్తుల లక్ష్మయ్య, పల్లె మధుకృష్ణ, కొండె శ్రీశైలం, బోదాసు వెంకటేశం పాల్గొన్నారు.

కలెక్టర్‌ను కలిసిన ఐద్వా బృందం

నవతెలంగాణ-నల్లగొండ కలెక్టరేట్



నల్లగొండ జిల్లాకు నూతనంగా వచ్చిన కలెక్టర్ హరిచందన దాసరిని బుధవారం ఐద్వా నల్లగొండ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా ప్రధాన కార్యదర్శి ప్రభావతి మాట్లాడుతూ జిల్లాలో మహిళలు ఎదుర్కొంటున్న సమస్యలు మద్యం నియంత్రించాలని బెల్టు షాపులు రద్దు చేయాలని, కాలేజీలలో ఈవిటీజింగ్ అరికట్టుడకు చర్యలు తీసుకోవాలని కోరారు. విషయంపై కలెక్టర్ సానుకూలంగా స్పందించి తప్పకుండా కృషి చేస్తానని తెలిపారని అన్నారు. కలెక్టర్‌ను కలిసిన వారిలో ఐద్వా జిల్లా అధ్యక్షురాలు పోలిబోయిన వరలక్ష్మి, ఐద్వా ఆఫీస్ బేరర్స్ కొండ అనురాధ, తుమ్మల పద్మ, కారంపుడి ధనలక్ష్మి, భూతం అరుణ కుమారి, పాదురి గోవర్ధన, ఐలమ్మ ట్రస్ట్ కన్వీనర్ మేకల వర్ష, బొల్లెపెల్లి మంజుల పాల్గొన్నారు.

రైతు బీమాపై అపోహలు వద్దు


- వ్యవసాయ శాఖ జెడిఎ శ్రీధర్ రెడ్డి

నవతెలంగాణ-నార్కట్‌పల్లి



రాష్ట్రంలో ప్రభుత్వం మారిందని దీంతో రైతు బీమా రద్దయిందని వస్తుందా ఆరోపణలో ఏమాత్రం నిజం లేదని రైతులు బీమాపై అపోహ పెట్టుకోవాల్సిన అవసరం లేదని వ్యవసాయ శాఖ జెడిఎ శ్రీధర్ రెడ్డి పేర్కొన్నారు. బుధవారం స్థానిక మండల వ్యవసాయ కార్యాలయంలో ప్రస్తుత వ్యవసాయ పద్ధతి పై అనుసరిస్తున్న విధానాలు ,ప్రభుత్వ సలహా సూచనలను వ్యవసాయ అధికారులకు తెలియజేసేందుకు ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. మండల వ్యవసాయ అధికారి ఏఈవోలు క్షేత్రస్థాయిలో పంట నమోదు ప్రక్రియను పరిశీలించి కచ్చితంగా నమోదుచేయాలని సూచించారు. ఈనెల 15న మిర్యాలగూడలో రైతు వేదికలో దృశ్య శ్రావణ కేంద్రం ప్రారంభం జరగనున్నట్లు చెప్పారు. ఈ సమావేశంలో వ్యవసాయ అధికారి ఎడవల్లి గిరిప్రసాద్, ఏ ఈ ఓ లు ఎండి లియాకత్ అలీ, విజయలక్ష్మి, చర్లపల్లి శిరీష, విష్ణువర్ధన్ రెడ్డి భార్గవి, పాల్గొన్నారు.

టీస్టాల్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే



నవతెలంగాణ-నార్కట్ పల్లి

మండల కేంద్రంలో నల్లగొండ చౌరస్తా బైపాస్ అద్దంకి రహదారిపై నూతనంగా ఏర్పాటు చేసిన నేచురల్ టీ స్టాల్ ను ఎమ్మెల్యే వేముల వీరేశం బుధవారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ స్రవంతి, టీ స్టాల్ యజమాని మామిడి విజయ్, సత్తయ్య, గడ్డం పశుపతి తదితరులు పాల్గొన్నారు.

డప్పు, చెప్పు వృత్తిదారులకు పెన్షన్ ఇవ్వాలి

నవతెలంగాణ-భువనగిరి



డప్పు, చెప్పు కళాకారులకు ప్రభుత్వం గౌరవించి పెన్షన్ ఇవ్వాలని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కోర్ కమిటీ సభ్యులు చిలక మారి గణేష్ డిమాండ్ చేశారు. బుధవారం స్థానిక రహదారి బంగ్లాలో జిల్లా కమిటీ సమీక్ష సమావేశంలో ఆయన మాట్లాడారు సబ్బండ కులాలకు రక్షణ ఇచ్చిన చెప్పులు కుట్టే వృత్తిదారులను గౌరవించి పెన్షన్ ఇవ్వాలన్నారు. మున్సిపల్, గ్రామ పంచాయతీ పారిశుధ్య కార్మికులను పర్మినెంట్ చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో చింతల శంకర్, బింగి రాధమ్మ ఇటుకల బంగారి , భూపతి కుమార్ పల్లేపటి నర్సింహ, ముదుగుల సీత రాములు పాల్గొన్నారు.

పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలి

నవతెలంగాణ-చౌటుప్పల్



నూతన పెన్షన్ విధానాన్ని రద్దుచేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని డిమాండ్ చేస్తూ బుధవారం చౌటుప్పల్ ఎల్ఐసీ బ్రాంచీ కార్యాలయం ముందు జీవిత భీమా ఉద్యోగులు జాయింట్ ఫ్రంట్ ఆఫ్ యూనియన్ ఆధ్వర్యంలో భోజన విరామ సమయంలో సమ్మె నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు ఉద్యోగులు మాట్లాడారు. నూతన పెన్షన్ విధానం రెండు తెలుగు రాష్ట్రాల్లో ఇస్తున్న ఆసరా పింఛన్ల కంటే తక్కువగా ఉంటుందని, వెంటనే నూతన పెన్షన్ విధానాన్ని రద్దుపరిచి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని డిమాండ్‌చేశారు. ఈ కార్యక్రమంలో భీమా ఉద్యోగులు విజయ్‌కుమార్, షర్మిల, శ్రీనివాస్, చంద్రశేఖర్, శరత్‌బాబు, భాస్కర్, రాజు, గణేశ్, సత్యనారాయణ, రాము, ధనలక్ష్మీ, హేమలత, అరుణ, శ్రీలక్ష్మీ వరగంటి నర్సింహ, రామకృష్ణ, యాదగిరి, ఏజెంట్లు పాల్గొన్నారు.

'పది' ఫలితాల్లో అగ్రస్థానంలో నిలపాలి

- డీఈఓ కె.నారాయణరెడ్డి



నవతెలంగాణ-గుండాల

రానున్న పదవ తరగతి ఫలితాలలో జిల్లాను అగ్రస్థానంలో నిలపాలని జిల్లా విద్యాధికారి కే.నారాయణ రెడ్డి కోరారు. బుధవారం ఆయన ఆకస్మిక పర్యటనలో భాగంగా మండలంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాన్ని సందర్శించారు. పాఠశాల రికార్డులు, వసతులు, బోధనా తీరు,అభ్యాసన స్థాయిలను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. పదవ తరగతి విద్యార్థినులతో కాసేపు ముచ్చటించారు.అనంతరం సీఆర్ టీలతో సమావేశమై ఎస్ఎస్సి ప్రత్యేక తరగతులపై తగు శ్రద్ధ పెంచి చక్కటి ఫలితాల సాధనకు కృషి చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో నీలం శ్రీనివాస్,కేజీబీవీఎస్ ఎస్ఓ ఆర్ విజయలక్ష్మి,గుండాల,మోత్కూరు సీఆర్పీలు డి లింగయ్య,వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.



గుట్టపట్టణంను అన్ని రంగాల్లోనూ అభివృద్ధి చేస్తా

- ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య

నవతెలంగాణ-యాదగిరి గుట్ట

యాదగిరి గుట్ట పట్టణంను అన్ని రంగాల్లోనూ అభివృద్ధి చేస్తానని ప్రభుత్వ విప్ , ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య అన్నారు. బుధవారం 12వ వార్డులో రూ.15 లక్షలతో 450 మీటర్ల అండర్ గ్రౌండ్ డ్రెయినేజీపనులను, 7వ వార్డులో డ్రెయినేజీ పనులను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. పట్టణ అభివృద్ధికి కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ ఎరుకల సుదా హేమెందర్ గౌడ్,12వ వార్డ్ మున్సిపల్ కౌన్సిలర్ బబ్బూరి మౌనిక శ్రీధర్, మున్సిపల్ కమిషనర్ అజయ్ కుమార్, ఏఈ నవీన్ కుమార్ కౌన్సిలర్స్ ముక్కెర్ల మల్లేశం, దండబోయిన అనిల్ కోఆప్షన్ సభ్యులు పేరబోయిన పెంటయ్య, మాజీ ఉప సర్పంచ్ గుండ్లపల్లి భరత్, వార్డ్ నాయకులు బలరాం, శివ కుమార్ నరసింహ, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

క్లినిక్‌లో స్కానింగ్ చేసుకుంటేనే డెలివరీ

- ఆస్పత్రి సూపరింటెండెంట్‌కు బాధితుల ఫిర్యాదు

నవతెలంగాణ-రామన్నపేట



చౌటుప్పల్ మండల కేంద్రంలో ఉన్న క్లినిక్ లోనే స్కానింగ్ రిపోర్ట్ తెస్తేనే ట్రీట్మెంట్ చేస్తామని డెలివరీ చేస్తామని రామన్నపేట ప్రభుత్వాసుపత్రి డాక్టర్ శ్వేత ప్రియాంక చెబుతూ ఇబ్బందుల గురి చేస్తున్నారని బాధిత మహిళ సల్ల మహేశ్వరి బుధవారం ఆస్పత్రి సూపరిండెంట్ డాక్టర్ వీరన్నకు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా మహేశ్వరి స్థానిక విలేకరులతో మాట్లాడుతూ గత తొమ్మిది నెలలుగా ప్రభుత్వ ఆసుపత్రిలోనే వైద్య పరీక్షలు చేయించుకుంటున్నానని ఆమె తెలిపారు. రానున్న ఐదు రోజుల్లో డెలివరీ అయ్యే అవకాశం ఉందని ఈ సమయంలో సీతా ప్రియాంక చౌటుప్పల్ కి వెళ్లి తన ప్రైవేటు క్లినిక్ లో స్కానింగ్ చేసుకుని రావాలని కరాకండిగా చెబుతున్నారని, బెదిరిస్తున్నారని ఆ స్కానింగ్ 4000 అవుతుందని తెలిపారని ఆమె అన్నారు. ఇలాంటి సంఘటనలు పునరాగం కాకుండా చర్యలు తీసుకోవాలని ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. ఫిర్యాదు ఇచ్చిన వారిలో మహేశ్వరి భర్త భాషా, కొమ్ము శేఖర్, తదితరులు ఉన్నారు.

గ్రామీణాభివృద్ధి సంస్థ ప్రగతిపై కలెక్టర్ అసంతృప్తి

- బ్యాంకు లింకేజీ, ఎన్‌పిఎలపై ప్రత్యేక శ్రద్ధ అవసరం
- సదరం క్యాంపు నిర్వహణకు చర్యలు చేపట్టాలి
- పింఛన్ దరఖాస్తుల డేటాను క్రోడీకరించి సిద్ధం చేయాలి
- నాంపల్లి మండలంలో తక్కువ వేతనాలకు గల కారణాలను తెలుసుకోవాలని ఏపిడికి ఆదేశం



నవతెలంగాణ-నల్గొండ కలెక్టరేట్

జిల్లా గ్రామీణాభి వృద్ధి సంస్థ ద్వారా అమలు చేస్తున్న మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం, స్వయం సహాయక సంఘాల మహిళలు బ్యాంక్ లింకేజీ, స్త్రీనిధి ఇతర కార్యక్రమాలను క్షేత్రస్థాయిలో నిర్దిష్ట కార్యాచరణతో పకడ్బందీగా అమలు చేసి ఆయా కార్యక్రమాల లక్ష్యం పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ హరిచందన దాసరి తెలిపారు. బుధవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ అధికారులతో ఏర్పాటు చేసిన సమావేశంలో డిఆర్‌డిఓ ద్వారా అమలు చేస్తున్న ఆయా కార్యక్రమాలను సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, కొన్ని మండలాలలో అభివృద్ధి పనులు వెనుకబడి ఉన్నాయని, అందుకు గల కారణాలను ఆమె అధికారులను అడిగి తెలుసుకున్నారు.మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో భాగంగా కూలీల హాజరు శాతం పెరిగేలా తగు చర్యలు తీసుకోవాలన్నారు. నాంపల్లి మండలంలో సరాసరి కూలీలకు అతి తక్కువ వేతనంకు గల కారణాలు తెలుసుకుని పనులు గుర్తించి కూలీలకు ఉపాధి హామీ పనులు కల్పించాలని ఏపిడిని ఆదేశించారు. మిర్యాలగూడ మండలంలో సరాసరి లేబర్ టర్నౌట్ తక్కువగా ఉందని మెరుగు పరచాలని కోరారు. మొబైల్ ద్వారా హాజరు శాతం గురించి దాని ఫలితాల గురించి అడిగి తెలుసుకున్నారు. మండలం, గ్రామాల వారీగా చేయవలసిన పనులను గుర్తించి లేబర్ టర్నౌట్ పెంచాలని ఆదేశించారు. గ్రామాల వారీగా ఫీల్డ్ అసిస్టెంట్లు, పంచాయతీ సెక్రటరీలు, అవసరం అయితే మేట్స్ లలో చదువుకున్న మొబైల్ వాడకంలో పరిజ్ఞానం ఉన్న వారి చేత మొబైల్ యాప్ లో హాజరు వేసేలా అధికారులు చర్యలు తీసుకోవాలని ఆమె ఆదేశించారు. జిల్లాలో ఇప్పటివరకు చేపట్టిన నర్సరీలు వాటి వివరాలను అధికారులు ఆమెకు వివరించారు. అంతేగాక తెలంగాణ క్రీడా ప్రాంగణాలు, సంపద వనాలు, సీఎం గిరి వికాసం, బడ్జెట్ తో పాటు బ్యాంకు లింకేజీ వివరాలు, శిక్షణ కార్యక్రమాలు, గ్రామీణ ప్రాంత ప్రజలు బాగుపడేలా జీవనోపాధులు కల్పించాలని ఆమె తెలిపారు. గ్రామాల వారిగా, మండలాల వారీగా ప్రజలకు ఎందులో ఉపాధి అవకాశాలు మెరుగుగా ఉన్నాయో క్షేత్ర స్థాయిలో పరిశీలించి ఆ విధంగా ప్రణాళికలు రూపొందించాలన్నారు. జిల్లాలో ఎక్కువగా సదరం సర్టిఫికెట్ల కోసం దరఖాస్తులు వస్తున్నాయని తెలుపగా, కలెక్టర్ వెంటనే స్పందించి ఫిబ్రవరి మాసం మొదటి వారంలో ప్రత్యేక క్యాంపుల నిర్వహణ కోసం తగు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ను ఆదేశించారు. జిల్లాలోని ఆర్థోపెడిక్ డాక్టర్లకు తగు ఆదేశాలు జారీ చేయాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ను ఆదేశించారు. ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ హేమంత్ కేశవ్ పాటిల్, డిఆర్డిఓ కాళిందిని, ఏపిడిలు, ఏపిఎంలు పాల్గొన్నారు.

ఆయిల్‌ఫామ్ అంతరపంటల సాగుతో అధికలాభం

- కలెక్టర్ ఎస్.వెంకట్రావు



నవతెలంగాణ-సూర్యాపేటకలెక్టరేట్

ఆయిల్‌ఫామ్‌లో అంతరపంటలసాగుతో అధిక లాభం పొందుతున్నారని జిల్లా కలెక్టర్ ఎస్ వెంకట్రావు తెలిపారు. బుదవారం సూర్యాపేట జిల్లాలోని చివ్వెంల మండలం, గుంపుల తిరుమలగిరి గ్రామంలో ఆయిల్‌ఫామ్ తోటలను కలెక్టర్ పరిశీలించారు. ఆయిల్ ఫామ్ పంటలలో అంతర పంటలుగా మిర్చి వేసిన రైతు ఎస్.రాఘవరెడ్డి తన 5 ఎకరాలలో ఆయిల్‌ఫామ్‌తో పాటుగా అంతరపంటగా వేసిన మిర్చి పంటను కలెక్టర్ పరిశీలించారు.అనంతరం ఆరున్నర ఎకరాలలో ఆయిల్‌ఫామ్ మొక్కలను వేసిన దుబ్బాక ప్రభాకర్‌రెడ్డి పొలాన్ని పరిశీలించారు.ఆయిల్‌ఫామ్ తో పాటుగా అంతర్పంటగా కంది పంట వేసిన ప్రభాకర్‌రెడ్డిని కలెక్టర్ అభినందించారు.పంట భూములలో వారు వాడుతున్న బిందు సేద్యం పరికరాలను పరిశీలించారు.ఉద్యాన శాఖ ద్వారా రైతులకు అందుతున్న పామాయిల్ తోటల సబ్సిడీ వివరాలను రైతులను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. రైతులు ప్రభాకర్‌రెడ్డి, రాఘవరెడ్డి వేసిన ఆయిల్‌ఫామ్ తోట ఎదుగుదల బాగుందని సంతృప్తిని వ్యక్తం చేశారు.పామాయిల్ సాగుతో పాటుగా అంతర్ పంటల ద్వారా మంచి ఆదాయం వస్తుందన్నారు.పంట నాలుగో సంవత్సరంలో పంట దిగుబడి వస్తుందని, ఇలాగే 30 ఏండ్ల పాటు ఆయిల్‌ఫామ్ తోటల వలన ప్రతినెల స్థిరమైన ఆదాయం వస్తుందని తెలిపారు. సూర్యాపేట జిల్లాలో పతంజలి కంపెనీ ద్వారా పామాయిల్ మొక్కల పంపిణీ జరుగుతుందని తెలిపారు.తోటలో మొదటి నాలుగు సంవత్సరాలు అంతర్ పంటలుగా మిర్చి, కూరగాయలు, వేరుశనగ, కంది ,అరటి, బొప్పాయి వంటి పంటల సాగు ద్వారా అధిక ఆదాయం పొందవచ్చన్నారు. అనుబంధ రంగాలైన పాడి పరిశ్రమ, కోళ్ల పెంపకం, గొర్రెల పెంపకం కూడా చేపట్టవచ్చన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఉద్యానవన పట్టు పరిశ్రమల అధికారి బి. శ్రీధర్, పతంజలి ఆయిల్‌ఫాం కంపెనీ డీజీఎం యాదగిరి, సూర్యాపేట ఉద్యాన అధికారి జగన్, పతంజలి సిబ్బంది హరీష్,సుధాకర్, రైతులు ఎస్.రాఘవరెడ్డి ,దుబ్బాక ప్రభాకర్‌రెడ్డి,అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

ఆన్‌లైన్ డేటాఎంట్రీపై కలెక్టర్ తనిఖీ

నవతెలంగాణ-చిట్యాలటౌన్



ప్రజా పాలనలో ప్రజల నుండి వచ్చిన దరఖాస్తుల ఆన్లైన్ డేటా ఎంట్రీ ప్రక్రియను జిల్లా కలెక్టర్ హరిచందన దాసరి, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ హేమంత కేశవ్ పాటిల్ తో కలసి తనిఖీ చేశారు. బుధవారం చిట్యాల తహశీల్దార్ కార్యాలయంలలో కలెక్టర్ ప్రజా పాలన అన్ లైన్ డేటా ఎంట్రీ ప్రక్రియను తనిఖీ చేసి ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా డేటా ఎంట్రీ చేయాలని సూచించారు. అభయహస్తం గ్యారంటీల కోసం వచ్చిన దరఖాస్తులలో విధిగా ఆధార్ నెంబర్‌ను ఆన్లైన్లో డేటా ఎంట్రీ నమోదు చేయాలన్నారు. గ్యారంటీల వారీగా దరఖాస్తులను వేరు వేరు చేసి కంప్యూటరీకరణ చేస్తున్న విధానాన్ని ఆమెకు అధికారులు వివరించారు. దరఖాస్తులను డేటా ఎంట్రీ చేస్తున్నప్పుడు ఏమైనా సమస్యలు వస్తున్నాయా అని అడిగి తెలుసుకున్నారు. అందుకు డాటా ఎంట్రీ ఆపరేటర్లు కొన్ని దరఖాస్తులలో మొబైల్ నెంబర్లు నమోదు చేయలేదని తెలుపగా, అదికారులు వెంటనే స్పందించి సంబంధిత గ్రామపంచాయతీ సెక్రటరీల ద్వారా వారి ఫోన్ నెంబర్లను సేకరించి నమోదు చేస్తున్నట్లు వివరించారు. ఆన్లైన్ డేటా ఎంట్రీ ప్రక్రియను వేగవంతంగా పూర్తి చేయాలని ఆమె అధికారులను ఆదేశించారు. చిట్యాల మండలంలో 13814, చిట్యాల మున్సిపాలిటీలో 4671 దరఖాస్తులు వచ్చినట్లు అధికారులు కలెక్టర్ కు వివరించారు. టీం లీడర్లు విధిగా అభయ హస్తం దరఖాస్తులను దగ్గర ఉండి పర్యవేక్షించి ఎక్కడా తప్పులు దొర్లకుండా పూర్తి చేయాలని ఆమె ఆదేశించారు. ఆన్లైన్ డాటా ఎంట్రీ పూర్తయిన దరఖాస్తులను ట్రంక్ బాక్సులలో లేదా బీరువాలలో భద్రపరచాలని తహశీల్దార్ లను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో చిట్యాల తహశీల్దార్ దశరథ, మునిసిపల్ కమిషనర్ రాందుర్గా రెడ్డి పాల్గొన్నారు.

బెల్ట్ షాపులు నడిపిస్తే చర్యలు తప్పవు: ఎస్సై

నవతెలంగాణ-సంస్థాన్‌నారాయణపురం

బెల్ట్ షాపులు నిర్వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్సై రాఘవేంద్ర హెచ్చరించారు.మండలంలోని వివిధ గ్రామాలలో నిర్వహిస్తున్న బెల్ట్ షాపు యజమానులకు బుధవారం పోలీస్ స్టేషన్ లో కౌన్సిలింగ్ ఇచ్చారు.బెల్ట్ షాప్ లను నిర్వహిస్తే కఠిన చర్యలు తప్పవన్నారు. బెల్ట్ షాపులు నిర్వహిస్తున్న కొంతమందిని తాసిల్దార్ ముందు బైండోవర్ చేశారు. బెల్టు షాపులకు మద్యం సరఫరా చేయొద్దని మద్యం షాపు యజమానులను ఆదేశించారు. బెల్ట్ షాపులకు మద్యం సరఫరా చేస్తే చర్యలు తీసుకుంటామన్నారు.

బాలింతలకు సన్మానం

నవతెలంగాణ-భువనగిరి

బేటి బచావో బేటి పడావో కార్యకలాపాల్లో భాగంగా బేటి జన్మోత్సవం సందర్భాన్ని ఉద్దేశించి జిల్లా మహిళా సాధికారత బృందం ఆడపిల్లలకు జన్మనిచ్చిన తల్లులను, బాలింతలకు పుట్టిన ఆడబిడ్డలకు చీరలు , ఫ్రాకులు పంపిణీ చేసి సత్కరించారు. బుధవారం జిల్లా శాఖ ఆధ్వర్యంలో కార్యక్రమాన్ని సంక్షేమ అధికారిని జి .అన్నపూర్ణ స్థానిక జిల్లా కేంద్ర ప్రభుత్వం ఆసుపత్రిలో ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారిని జి అన్నపూర్ణ ఆసుపత్రి ఆర్ఎంఓ. డాక్టర్. శ్రీనివాస్, డాక్టర్ .కవిత, భువనగిరి సిడిపిఓ స్వరాజ్యం సూపర్వైజర్లు కే .పద్మ , నర్మదా డి .హెచ్. ఈ. డబ్ల్యూ. కోఆర్డినేటర్ హర్ష , మహిళా సాధికారత కేంద్ర బృందం పాల్గొన్నారు.

గొర్రెల పంపిణీ పథకం వెంటనే ప్రారంభించాలి

గొర్రెల మేకల పెంపకం దారుల అభివృద్ధి సొసైటీ మాజీ చైర్మెన్ డా.దూదిమెట్ల బాలరాజు యాదవ్

నవతెలంగాణ-భువనగిరి రూరల్



ప్రభుత్వం వెంటనే గొర్రెల పంపిణీ పథకం ప్రారంభించాలని కోరుతూ గొర్రెల మేకల పెంపకం దారుల అభివృద్ధి సొసైటీ మాజీ చైర్మన్ డాక్టర్ దూదిమెట్ల బాలరాజు యాదవ్ డిమాండ్ చేశారు. బుధవారం యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ కార్యాలయం ప్రధాన గేటు ముందు నిరసన వ్యక్తం చేశారు. ఆమేరకు కలెక్టరేట్ లో వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్యక్రమం లో గొర్రెలు, మేకల పెంపకందారుల సంఘం అధ్యక్షులు,సభ్యులు, గొర్రెలు యూనిట్లు రాని లబ్దిదారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గొర్రెల యూనిట్లను ఇవ్వండి లేదా డీడీల కు కట్టిన పైసలు అయిన వాపస్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. గొర్రెల పంపిణీ పథకం ప్రభుత్వం వెంటనే కొనసాగిం చాలని గత ప్రభుత్వంలో రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాలలో చాలా మంది యాదవ కురుమ సోదరులు ఒక్కొక్కరు రూ.43750 రాష్ట్రవ్యాప్తంగా డీడీలను కట్టారని గుర్తు చేశారు.ఎలక్షన్ మ్యానిఫెస్టోలో భాగంగా కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీని వెంటనే అమలు చేయాలని, యాదవ కురుమ సోదరులకు న్యాయం చేయాలని కోరారు. ఇప్పటికే డీడీలు కట్టిన వారు కలెక్టర్ ఖాతాలో డబ్బు జమ చేయబడిందన్నారు. తమకు గొర్రెల యూనిట్లు మంజూరు చేయకపోతే తమ తడాఖా చూపిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో అయోధ్య యాదవ్, పుట్ట వీరేష్ యాదవ్, సూర్యనారాయణ, వెంకటేష్ యాదవ్, ర్యాకెల శ్రీనివాస్, కంకల మహేష్‌లు పాల్గొన్నారు.

రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరం

నవతెలంగాణ- బొమ్మలరామారం



రోటరీ క్లబ్ ఆఫ్ భువనగిరి సెంట్రల్ ఆధ్వర్యంలో బొమ్మలరామారం మండలంలోని మేడిపల్లి గ్రామం జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాల లో బుధవారం ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించారు.90 మంది విద్యార్థులకు కంటి పరీక్షలు నిర్వహించి,కంటి సమస్య ఉన్న 6 మందికి విద్యార్థులకు వివేరా హోటల్స్ యజమాని సద్ది వెంకట్ రెడ్డి ద్వారా ఉచితంగా కంటి అద్దాలు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో రోటరీ క్లబ్ సెంట్రల్ అధ్యక్షులు పక్కీరు కొండల్ రెడ్డి,గడ్డం జ్ఞాన ప్రకాష్ రెడ్డి, మాజీ అధ్యక్షులు రోటరీ సభ్యులు ఎస్.పి ఉపేందర్ రావు, హమీద్ పాషా, రెడ్ క్రాస్ జిల్లా డైరెక్టర్ యాసీంసి ,చైర్మన్ యస్ శ్రీనివాస్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు బి. నర్సింహ, ఉపాధ్యాయులు బి.సత్యం, బి.మల్లయ్య,వి.సుజ్ఞాని, బాల్ రెడ్డి, వెంకటేశ్వర్లు,చంద్రశేఖర్,సుమంత్ హాస్పిటల్ వైద్య బృందం కృష్ణమూర్తి,సాజిద్, తదితరులు పాల్గొన్నారు.

కల్యాణ లక్ష్మి చెక్కులు పంపిణీ

నవతెలంగాణ-ఆలేరుటౌన్

ఆలేరు మండలం పటేల్ గూడెం గ్రామంలో మాజీ ఎంపీటీసీ, పిక్క శ్రీనివాస్ బుధవారం లబ్దిదారులు ఇక్కిరి బాగ్య రవి, పోతు శ్రీనులకు కల్యాణలక్ష్మి చెక్కులను పంపిణీచేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం,ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో ప్రవేశపెడుతున్న ఆరు గ్యారెంటీ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎన్ ఎస్ యు ఐ మండల అధ్యక్షులు సుంకరి విక్రమ్. గ్రామశాఖ అధ్యక్షులు బంద్రు జహంగీర్, లబ్ధిదారులు ఇక్కిరి.భాగ్యరవి ,పోతు శ్రీను తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నల్లగొండ, సూర్యాపేట
యాదాద్రిభువనగిరి
గురువారం | జనవరి 11, 2024 | www.navatelangana.com

ఫిబ్రవరి 29న చలో హైదరాబాద్ పోరుగర్జన

నవతెలంగాణ-సూర్యాపేటకలెక్టరేట్

హైదరాబాదు ఇందిరాపార్క్‌లో ఫిబ్రవరి 29న జరిగే చలో హైదరాబాద్ పోరుగర్జన సభను విజయవంతం చేయాలని ఎమ్మార్పీఎస్‌టీఎస్ జిల్లా అధ్యక్షులు పాలడుగు పరుశురాములు మాదిగ కోరారు.బుధవారం జిల్లా కేంద్రంలోని సైనిక్‌పూరి కాలనీలోని ఆ సంఘ కార్యాలయం ఆవరణంలో చలో హైదరాబాద్ పోరు గర్జన కరపత్రాన్ని ఆవిష్కరించి మాట్లాడారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు కుర్రినాగయ్య, సూర్యాపేట టౌన్‌కార్యదర్శి దగ్గుపాటి వెంకన్న, పట్టణ ఉపాధ్యక్షులు దైవ ఉపేందర్, యూత్ ఉపాధ్యక్షులు బండారి సంపత్, గోలి మహేష్, కుర్రి వాసు, విజయ్, అభిషేక్, మహేష్, తదితరులు పాల్గొన్నారు.



మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డిని కలిసిన కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు

నవతెలంగాణ-తుంగతుర్తి

కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు చెవిటి వెంకన్నయాదవ్ బుధవారం సివిల్ సప్లై ఇరిగేషన్ శాఖ మాత్యులు ఉత్తమ్ కుమార్‌రెడ్డిని కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ మేరకు ఆయన తెలంగాణ సచివాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ మేరకు జిల్లాలో పార్టీ బలోపేతం చేయడంతో పాటు పలు సమస్యలపై మంత్రితో చర్చించారు.



ఉపాధ్యాయులకు 'టెట్' టెన్షన్



- ఉపాధ్యాయులను వేధిస్తున్న ఎన్సీటీఈ నిబంధన
- విద్యా శాఖ నిర్ణయంపై ఉత్కంఠ

నవతెలంగాణ-నకిరేకల్

ఉపాధ్యాయుల పదోన్నతులకు టెట్ అర్హత సాదించాలన్న నిబంధన పలువురిలో ఆందోళన కలిగిస్తోంది. టెట్ అర్హతతోనే ఉపాధ్యాయుల పదోన్నతి కల్పించడానికి సర్కారు కసరత్తు లు చేస్తుందనే ఊహాగానాలతో సీనియర్ ఉపాధ్యాయులు ఆందోళనకు గురవుతున్నారు.2011 సంవత్సరానికి ముందు టెట్ అర్హత లేకుండా ఉపాధ్యాయులను డీఎస్సీ పరీక్షల ద్వారా నియమించారు.అలాంటప్పుడు టెట్ ఉత్తీర్ణత ఉండాలనే వాదన సరికాదని పలువురు ఉపాధ్యాయులు వాదిస్తున్నారు. ప్రతి ప్రభుత్వ ఉపాధ్యాయుడికి పదోన్నతికి టెట్ అర్హత తప్పని సరిగా చేయాలని కోరుతూ 2017 తదుపరి టీచర్లుగా చేరిన పలువురు ఉపాధ్యాయులు గతంలో న్యాయ పోరాటం చేసి విజయం సాధించారు. ప్రస్తుతం టెట్ అర్హతతోనే పదోన్నతుల ప్రక్రియకు యోచిస్తుండదాన్ని వ్యతిరేకిస్తూ పలువురు ఉపా ధ్యాయులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

పదోన్నతులకు టెట్‌తో ముడి

ఉపాధ్యాయ పదోన్నతులకు టెట్ ఉత్తీర్ణత ఉండాలనే నిబంధన చాలా రోజుల నుంచి ఉన్నా ఇది తప్పనిసరి చేయాలని విద్యాశాఖ తుది నిర్ణయానికి వచ్చింది. దీంతో జిల్లాలోని సుమారు 3 వేలకు పైగా సీనియర్ ఉపాధ్యాయ వర్గాల్లో ఆందోళన వ్యక్తమవుతోంది. గడిచిన అక్టోబరులో ఉపాధ్యాయ ఉన్నతుల ప్రక్రియ నిలిచిపోగా, తాజాగా ఈ వివాదం తెరపైకి వచ్చింది. 2008లో తొలిసారి టెట్ నిర్వహించగా, తరువాత కొన్నేళ్లకు నేషనల్ కౌన్సి ల్ ఫర్ టీచర్ ఎడ్యుకేషన్ (ఎన్సీటీఈ) ప్రతి ఉపాధ్యాయుడికీ ఉత్తీర్ణత తప్పని సరి చేస్తూ ఉత్తర్వులిచ్చింది. కానీ 2008కి ముందు ఉపాధ్యాయులుగా ఎన్నికైన చాలా మందికి టెట్ అర్హత లేదు. ఇలాంటి వారందరి పదోన్నతి ప్రస్తుతం ప్రశ్నార్థకం కానుంది.


ప్రత్యేక టెట్ నిర్వహణ

రాష్ట్రంలో దాదాపుగా 96 వేల మంది టెట్ అర్హత లేకుండా టీచర్లుగా పనిచేస్తున్న వారు ఉన్నారన్న అంచనా ఉంది. 2017 తదుపరి నియమితులైన వారికే టెట్ అర్హత ఉంది. ఈ లెక్కన అర్హత ఉన్న వాళ్ల సుమారు 10 వేలకు మించి ఉండే అవకాశం లేదని ఉపాధ్యాయ వర్గాలు అంటున్నాయి. ఈ పరిస్థితుల్లో పలువురు టీచర్లు, సంఘాల ప్రతినిధులు అధికారుల దృష్టికి తీసుకెళ్లి సమస్య పరిష్కారం దిశగా అడుగులు వేయడానికి ప్రయత్నం చేస్తున్నారు. మూడేళ్లలో ఉపాధ్యాయులంతా టెట్ అర్హత పొందేలా ప్రభుత్వ పరంగా ఓ నిర్ణయం తీసుకునే అవకాశాన్ని పరిశీలిస్తున్నారు. ఇందుకు సర్వీసులో ఉపాధ్యాయులకు ప్రత్యేక టెట్ నిర్వహించాలని విజ్ఞప్తి చేస్తున్నారు. ఇలా వీలు పడని పక్షంలో ప్రత్యేక జీవో జారీ చేసి పదోన్నతులలో టెట్ నిబంధనను ఎత్తివేయాలని డిమాండ్ చేస్తున్నారు. ఇదిలా ఉండగా టెట్ పరీక్ష రాయాలంటే 45 ఏళ్ల లోపు ఉండాలన్న నిబంధన ఉంది. సర్వీసులో ఉన్న పలువురు ఉపాధ్యాయులు కొందరు పదవీ విరమణ వయస్సుకు సైతం సమీపంలో ఉన్నారు.ఈ వయస్సులో తాము టెట్ రాసేదెలా...అర్హత పొందేదెలా అని ఆందోళన చెందుతున్నారు.

సగానికి పైగా..

జిల్లా వ్యాప్తంగా సుమారు మూడు వేల మందికి పైగా ఉపాధ్యాయులుండగా వీరిలో 50 శాతానికి పైగానే టెట్ అర్హత లేని వారు ఉన్నారు. జిల్లాలో సుమారు రెండు వేల మందికి పైగా టెట్ ఉత్తీర్ణత అర్హత లేని సీనియర్ ఉపాధ్యాయులున్నట్లుగా విద్యాశాఖ వర్గాలు అంచనా వేస్తు న్నాయి. ఇలాంటి వారికి ఎన్సీటీఈ తీసుకున్న నిర్ణయం ఇబ్బంది కలిగించేదే. వాస్తవానికి ఉపాధ్యాయ పదోన్నతులు,బదిలీల ప్రక్రియ అక్టోబర్‌లోనే జరగాల్సి ఉండగా, హైకోర్టు మధ్యంతర ఉత్తర్వులతో నిలిచిపోయింది. తాజాగా ఎన్సీటీఈ ఇచ్చిన ఉత్తర్వులపై విద్యాశాఖ ఎలాంటి నిర్ణయం తీసుకుంటుందనే దానిపై సీనియర్ ఉపాధ్యాయుల్లో ఉత్కంఠ నెలకొంది. మరో వైపు ఈ ఉత్తర్వులతో తమకు తగిన ప్రాధాన్యత లభిస్తుందని 2012, 2017లో జరిగిన టెట్ ద్వారా ఉత్తీర్ణులైన ఎస్ఏ,ఎస్‌జీటీ ఉపాధ్యాయ వర్గాల్లో ఆనందం వ్యక్తమవుతోంది.

పదోన్నతులకు టెట్ నుంచి మినహాయింపునివ్వాలి
టి.నర్సింహమూర్తి
మండల అధ్యక్షులు, టీఎస్‌యూటీఎఫ్, నకిరేకల్.



పదోన్నతులకు తప్పనిసరిగా టెట్ ఉత్తీర్ణత ఉండాలన్న నిబంధన సరైనది కాదు.ఇరువై ఏళ్ళుగా ఒకే కేడర్ లో పని చేసి సర్వీసు చివరిలో పదోన్నతి వస్తుందని ఎదురు చూస్తున్న ఉపాధ్యా యుల ఆశలపై నీళ్ల చల్లినట్లు అవుతుంది. ఉపాధ్యాయుల పదోన్నతుల్లో సంక్షోభాన్ని రాష్ట్ర ప్రభుత్వం నివారించాలి. గత ఎనిమిదేండ్లలో పదోన్నతుల్లేక టీచర్లు ఇబ్బందులు పడుతున్నారు. పదోన్నతులు పొందాలంటే ఎన్సీటీఈ నిబంధనల ప్రకారం టెట్ ఉత్తీర్ణులు కావాలనడం ఉపాధ్యయులను తీవ్ర ఆందోళనకు గురిచేస్తున్నది. పదోన్నతులకు టెట్ నుంచి మినహాయింపునివ్వాలి. లేదా ఇన్‌సర్వీస్ టీచర్ల కోసం ప్రత్యేకంగా టెట్‌ను నిర్వహించాలి.అదీ వీలుకాకుంటే కనీసం ఐదేండ్ల వరకు ఉపాధ్యాయులు టెట్ ఉత్తీర్ణులు కావాలనే నిబంధనను విధించాలి.



రోడ్డెక్కిన లారీ డ్రైవర్లు

- హిట్ అండ్ రన్ న్యాయ సంహితచట్టాన్ని రద్దు చేయాలని ధర్నా
- కోదాడ జాతీయ రహదారిపై భారీగా నిలిచిపోయిన వాహనాలు
- పోలీసుల జోక్యంతో ధర్నా విరమించిన లారీ డ్రైవర్లు

నవతెలంగాణ-కోదాడరూరల్

కేంద్ర ప్రభుత్వం కొత్తగా ప్రవేశపెట్టిన హిట్ అండ్ రన్ న్యాయ సంహిత చట్టాన్ని రద్దు చేయాలని పట్టణంలోని బైపాస్ రోడ్డుపై లారీ డ్రైవర్లు బుధవారం ధర్నాకు దిగారు. లారీలను రోడ్డుపై నిలిపి రోడ్డుకు అడ్డంగా బైఠాయించారు. కేంద్ర ప్రభుత్వం తెచ్చిన చట్టంతో లారీ డ్రైవర్ల జీవితాలు బుగ్గిపాలవుతాయని ఆవేదన వ్యక్తం చేశారు. చట్టాలను రద్దు చేయాలని డిమాండ్ చేశారు .లారీ డ్రైవర్ల ధర్నాతో విజయవాడ హైదరాబాదు రోడ్డుపై భారీగా వాహనాలు నిలిచిపోయాయి పెద్ద ఎత్తున ట్రాఫిక్ జామ్ అయ్యింది.పోలీసులు సంఘటనా స్థలానికి వెళ్లి డ్రైవర్లకు నచ్చజెప్పి ధర్నాను విరమింపజేశారు.

ముగిసిన అయ్యప్ప స్వాములకు అన్నదాన కార్యక్రమం

నవతెలంగాణ -కోదాడరూరల్

10 ఏండ్లకింద హుజుర్‌నగర్ రోడ్ బైపాస్ పక్కన గాలి రమేష్‌నాయుడు బ్రదర్స్ స్థలం నందు అయ్యప్ప, శివ, కనకదుర్గమ్మ, వెంకటేశ్వర్ల స్వామి మాలదారుల అన్నదాన కార్యక్రమం ముగిసినట్లుగా నిర్వాహకులు గాలి శ్రీనివాస్ నాయుడు స్వామి బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు.ప్రతి సంవత్సరం 30వేల మంది స్వాములకు అన్నదానం చేస్తున్నట్లు తెలిపారు. కొత్త సంవత్సరం పురస్కరించుకొని , ముగింపు సందర్భంగా అయ్యప్ప స్వామికి, అయ్యప్ప గుడి ప్రధాన అర్చకులు వివేక్ సీనియర్ గురుస్వాములుచే ఘనంగా 18రకాల పుష్పలతో పూలభిషేకం, అభిషేకాలు నిర్వహించారు.అన్నదానం నిర్వహించారు.కోదాడ, పరిసరప్రాంత అయ్యప్పస్వామి భక్తులు,స్నేహితులకు ప్రతి రోజు 400నుండి 500 మందిస్వాములకు అన్నదానం చేస్తున్నట్లు తెలిపారు.



ఓటు నమోదుకు ఫిబ్రవరి 6 చివరి తేదీ

- యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతు కె.జండగే

నవ తెలంగాణ- భువనగిరి రూరల్

వరంగల్, ఖమ్మం, నల్లగొండ జిల్లాల పట్టభద్రుల నియోజక వర్గ ఎన్నికలకు సంబంధించి ఓటు నమోదు కొరకు ఫిబ్రవరి 6 వ తేదీ చివరి తేదీ అని, ఓటు నమోదు కోసం ఎపిక్ కార్డు తప్పనిసరి అని జిల్లా కలెక్టరు హనుమంతు కే జెండగే తెలిపారు. బుధవారం కలెక్టరేటు మీటింగ్ హాలులో రెవిన్యూ డివిజనల్ అధికారులు, తహసీల్దార్లు, డిప్యూటీ తహసీల్దార్లకు పట్టభద్రుల నియోజక వర్గ ఎన్నికల శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. అధికారులకు జిల్లా రెవిన్యూ అదనపు కలెక్టరు ఏ భాస్కరరావు, మాస్టర్ ట్రైనర్ నర్సిరెడ్డి ఎన్నికల నిర్వహణపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా శిక్షణ ఇచ్చారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టరు మాట్లాడుతూ వరంగల్, ఖమ్మం, నల్లగొండ జిల్లాల పట్టభద్రుల నియోజక వర్గ ఎన్నికలకు సంబంధించి వచ్చే ఫిబ్రవరి 6 వ తేదీ ఓటరు నమోదుకు ఫారం 18 దాఖలు చేయడానికి చివరి తేదీ అని, ఎన్నికల నిర్వహణ పట్ల పూర్తి అవగాహన పొందాలని తెలిపారు. వచ్చే ఫిబ్రవరి 24 తేదీ నాడు ముసాయిదా ఓటర్ల జాబితా ప్రచురించడం జరుగుతుందని, అందుకు సంబంధించి వచ్చే ఫిబ్రవరి 24 నుండి మార్చి 14 వ తేదీ వరకు చేర్పులు, తొలగింపులకు సంబంధించిన దరఖాస్తులు స్వీకరించడం, వచ్చే ఏప్రిల్ 4 వ తేదీన తుది ఓటర్ల జాబితా ప్రచురించడం జరుగుతుందని తెలిపారు. చేర్పులు, తొలగింపుల కొరకు తహశీలుదార్ల కార్యాలయాలలో దరఖాస్తులు ఇవ్వవచ్చునని, లేదా ఎన్నికల కమిషన్ వెబ్ సైట్ http:// ceotserms 2.telangana. gov.in/mlc /form18.aspx లో నేరుగా దరఖాస్తు చేసుకోవచ్చునని తెలిపారు. ఓటు నమోదు కోసం తేది 01-11-2023 నాటికి మూడు సంవత్సరాలు ముందుగా డిగ్రీ పూర్తి అయి ఉండాలని, ఓటు నమోదు కోసం ఎపిక్ కార్డు తప్పనిసరి అని, ఎపిక్ కార్డు ఉంటేనే ఓటు నమోదు చేసుకోవడం జరుగుతుందని, ఎపిక్ కార్డు ఏ నియోజకవర్గానికి సంబంధించి ఉంటే అదే నియోజక వర్గంలో ఓటు నమోదు చేసుకోవాలని, ఎపిక్ కార్డు వెంట ఆధార్ కార్డు, డిగ్రీ సర్టిఫికెట్ జీరాక్సు జత చేయాలని తెలిపారు. డిగ్రీ సర్టిఫికెట్ సంబంధించి ఎన్నికల సంఘం యూనివర్సిటీల లిస్ట్ పంపుతుందని, దాని ప్రకారం పరిశీలించాలని తెలిపారు. ఉద్యోగస్తులు అయితే వారి శాఖాధిపతి సేవా పుస్తకం ప్రకారం డిగ్రీ సర్టిఫికెట్ వివరాలను ధృవీకరించి పంపవచ్చునని తెలిపారు. ఓటు నమోదు కోసం వచ్చిన దరఖాస్తులను బూత్ లెవల్ సూపర్వైజరు, డిజిగ్నేటెడ్ అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించాలని, ప్రతి ఓటు నమోదు దరఖాస్తుకు ఒక ఫైల్ రూపొందించాలని తెలిపారు. పట్టభద్రుల ఎన్నికల నిర్వహణలో అప్రమత్తంగా ఉండి జాగ్రత్తగా విధులు నిర్వహించాలని సూచించారు.



వేతన సవరణను వెంటనే అమలు చేయాలి

- ఐసీఈయూ ఆధ్వర్యంలో ధర్నాకు దిగిన ఎల్ఐసీ ఉద్యోగులు

నవతెలంగాణ-సూర్యాపేటకలెక్టరేట్

ఏడాది నుండి పెండింగ్‌లో ఉన్న వేతనసవరణను వెంటనే అమలు చేయాలని ఎల్ఐసీ ఉద్యోగుల సంఘం ప్రెసిడెంట్ ఎల్.మోహన్‌సింగ్ అన్నారు. బుధవారం సూర్యాపేట జిల్లా కేంద్రంలో ఎల్ఐసి ఆఫీస్ ముందు జాయింట్ యాక్షన్ కమిటీ ఆదేశానుసారం మధ్యాహ్నం 12.30గంటల నుండి 1.30 వరకు వన్ అవర్ సమ్మె నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇన్సూరెన్స్ కార్పొరేషన్ ఎంప్లాయిస్ యూనియన్ ఆధ్వర్యంలో క్లాస్ 3 ఉద్యోగులను రిక్రూట్ మెంట్ చేయాలని, నూతన పెన్షన్ స్కీం స్థానంలో పాత పెన్షన్ స్కీంను వెంటనే అమలు చేయాలని ఉద్యోగులకు పని భారం తగ్గించి న్యాయం చెయ్యాలని అన్నారు.ఈ కార్యక్రమంలో సెక్రెటరీ డి.ప్రభాకర్, డివిజన్ కమిటీ మెంబెర్ కె.రామయ్య, సీనియర్ నాయకులు కె. గోపి, ఆఫీసర్స్ కోమరెల్లి రవీందర్, కిరణ్ కుమార్, బి.శంకర్, ఎల్లేష్‌కుమార్, హరిశంకర్, నరేష్‌కుమార్, చాంద్‌పాషా, ఉమెన్ సబ్ కమిటీ కన్వీనర్ సువర్ణ,అరుణ, రవీందర్, రామకృష్ణ, డెవలప్‌మెంట్ ఆఫీసర్స్ వెంకటేశ్వర్‌రావు, వై.వెంకట్‌రెడ్డి, అసిస్టెంట్ బ్రాంచి మేనేజర్ రమేష్,జాయింట్ యాక్షన్ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.





దివీస్ ఆధ్వర్యంలో ఉచిత వైద్యశిబిరం

నవతెలంగాణ-చౌటుప్పల్ రూరల్

చౌటుప్పల్ మండలంలో ధర్మోజిగూడెం,ఎల్లంబాయి గ్రామాల్లో మండల పరిషత్ పాఠశాలల బాల బాలికలకు దివీస్ ఆధ్వర్యంలో బుధవారం ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ఆయా గ్రామాల సర్పంచులు గుర్రం కొండయ్య,చిన్నం లావణ్యమల్లేష్ హాజరై మాట్లాడారు. బాల బాలికలకు బ్యాగులు పాదరక్షలు అందజేశారు.అనంతరం డాక్టర్ జయంత్ కుమార్ ఆధ్వర్యంలో పిల్లలకు పరీక్షించి మందులు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ కొంతం రామకృష్ణారెడ్డి ప్రధానోపా ధ్యాయాలు కే.విజయరాణి,విజయమ్మ బుచ్చిరెడ్డి ,దివీస్ సిఎస్ఆర్ ఇన్‌చార్జి వల్లూరి వెంకటరాజు ,సాయికృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

కస్తూర్బా పాఠశాలలో దుప్పట్లు పంపిణీ

నవతెలంగాణ-తుంగతుర్తి

కోమటిరెడ్డి ప్రతీక్‌రెడ్డి ఫౌండేషన్ ఆధ్వర్యంలో బుధవారం మండల కేంద్రంలోని కస్తూర్బాపాఠశాలలో చదువుతున్న విద్యార్థినులకు దుప్పట్లు, బెడ్‌షీట్స్ పంపిణీ చేశారు.ఈ మేరకు కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు దొనకొండ రమేష్ మాట్లాడుతూ పాఠశాలలో మౌలిక సమస్యలతో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారనే విషయం తన దృష్టికి రావడంతోటే రాష్ట్ర మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్లానని తెలిపారు.పాఠశాలలో విద్యార్థులు సరైన దుప్పట్లు బెడ్ షీట్లు లేక చలికి వణుకుతున్నారనే విషయం తెలియడంతోటే ప్రతీక రెడ్డి ఫౌండేషన్ స్పందించి బెడ్ సీట్లు పంపిణీ చేయడం జరిగిందన్నారు.పాఠశాలలో నెలకొన్న సమస్యలను స్థానిక శాసనసభ్యులు మందుల సామేలతో పాటు రాష్ట్ర మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి దృష్టికి తీసుకెళ్లి పాఠశాలలో నెలకొన్న సమస్యలను పరిష్కరించేందుకు తన వంతు కృషి చేస్తానని తెలిపారుఈ కార్యక్రమంలో పాఠశాల ప్రత్యేక అధికారిని మౌనిక,కొత్తగూడెం సర్పంచ్ విజయకుమార్, నాయకులు ఓరుగంటి సత్యనారాయణ, కటకం వెంకటేశ్వర్లు,సీహెచ్.రాములు, జటంగి మహేష్,అక్కెనపల్లి రాములు,దాచేపల్లి సతీష్, లింగరాజు, సందీప్ తో పాటు పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.





గృహలక్ష్మి లబ్దిదారులను కొనసాగించాలని వినతి


నవతెలంగాణ-భువనగిరిరూరల్

గత ప్రభుత్వం మంజూరు చేసిన గృహలక్ష్మి లబ్దిదారులను యథావిధంగా కొనసాగించాలని కోరుతూ లబ్దిదారులతో కలిసి బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు కంచర్ల రామకృష్ణారెడ్డి ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్‌ను కలిసి వినతి పత్రం అందజేశారు . ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ చైర్మెన్ సందీప్ రెడ్డి, మాజీ జిల్లా గ్రంథాలయచైర్మెన్ జడల అమరేందర్ గౌడ్, మున్సిపల్ చైర్మెన్ఎన్నబోయిన ఆంజనేయులు, మార్కెట్ కమిటీ చైర్మెన్ ఎడ్ల రాజేందర్ రెడ్డి , జడ్పిటిసి బీరు మల్లయ్య, మున్సిపల్ వైస్ చైర్మెన్ చింతల కృష్ణయ్య , బీఆర్ఎస్ వివిధ మండల అధ్యక్షులు జనగాం పాండు , పాటి సుధాకర్ రెడ్డి , తుమ్మల వెంకటరెడ్డి, పట్టణ పార్టీ అధ్యక్షులు ఏ వి కిరణ్ కుమార్ , కౌన్సిలర్ గోమారి సుధాకర్ రెడ్డి, కార్యదర్శి రచ్చ శ్రీనివాస్ రెడ్డి, ఓం ప్రకాష్, నాయకులు ఇట్టబోయిన గోపాల్, సూరపల్లి రమేష్, అతికం లక్ష్మీనారాయణ గౌడ్, అబ్బ గాని వెంకటేష్ ,తాడూరు బిక్షపతి గారు, తాడెం రాజశేఖర్, సుభాష్ , సహదేవ్ , నరసింహ, శ్రీశైలం, శ్రీధర్ యువజన విభాగం అధ్యక్షులు పెంట నితీష్, ప్రధాన కార్యదర్శి నాగారం సూరజ్, శివకుమార్,అజయ్, ఫజల్ ఉద్దీన్ నాయకులు పాల్గొన్నారు.

అభ్యుదయ కవి గోదాసు బాలయ్య మృతి

నవతెలంగాణ- రామన్నపేట


రామన్నపేట పట్టణానికి చెందిన అభ్యుదయ కవి గోదాసు బాలయ్య బుధవారం వయోభారం తో పాటు అనారోగ్యంతో మృతి చెందారు. బాలయ్య కొన్ని దశాబ్దాల పాటు పలు ప్రముఖ దినపత్రికల ఏజెంట్‌గా పని చేశారు. ఒక వైపున అనారోగ్యం, వయోభారం పిడిస్తున్నప్పటికీ హైదరాబాద్‌లోని తన ఇద్దరి కూతుళ్ళ ఇళ్లల్లో ఉంటూ కూడా రామన్నపేట ప్రతినిధులకు, పత్రిక విలేకరులకు, పలువురు వివిధ పార్టీల నాయకులు నిరంతరం ఫోన్ చేసి రామన్నపేట అభివృద్ధికి అందరూ తోడు పడండి అంటూ ఫోన్ చేసి కోరుకునేవారు. ఆయన భౌతిక కాయంపై స్థానిక సర్పంచ్ గోదాసు శిరీష పృథ్వీరాజ్, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు మొహమ్మద్ జమీరుద్దీన్, మాజీ సర్పంచ్ ఆకవరపు మధుబాబు, వార్డు సభ్యులు గొలుసుల ప్రసాద్, సిపిఐఎం పార్టీ నాయకులు బావండ్లపల్లి బాలరాజు, గాదె నరేందర్, వివిధ పార్టీల నాయకులు రామిని రమేష్, లేంకల ప్రవీణ్, కొమ్ము శేకర్, జెల్ల వెంకటేశం,కొత్త పల్లీ అబ్రహం కుమార్, లవణం సాయి, మొహమ్మద్, అజార్, బర్ల స్వామి, మోటే క్రాంతి తదితరులు పూలమాలలు వేసి నివాళులర్పించారు.



నేడు ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య సన్మాన మహోత్సవం

నవతెలంగాణ-బొమ్మలరామారం

యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో ప్రభుత్వ విప్ ఆలేర్ శాసనసభ్యులు బీర్ల ఐలయ్య సన్మాన మహోత్సవ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు రామిడి శ్రవణ్ ప్రసాద్ రెడ్డి, జిల్లా యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి దేశెట్టి చంద్రశేఖర్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. గురువారం సాయంత్రం భువనగిరిలో న్యూ దీప్తి హోటల్లో జరగబోయే సన్మాన మహోత్సవ కార్యక్రమానికి కాంగ్రెస్ కార్యకర్తలు,యువజన నాయకులు, యూత్ కాంగ్రెస్ యువకులు ప్రతి ఒక్కరూ హాజరై విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి బొబ్బిలి నర్సిరెడ్డి, కళ్లెం సాయికుమార్ గౌడ్, గోపికృష్ణ, అలీమ్, జమీల్, మధు, శ్రవణ్, ఉపేందర్, పలువురు కార్యకర్తలు పాల్గొన్నారు.



హత్యజరిగిన స్థలాన్ని పరిశీలించిన ట్రైన్ ఐపీఎస్ రాజేష్‌మీనన్

నవతెలంగాణ-నేరేడుచర్ల

మండలంలోని తెలగరామయ్య గూడెంకు చెందిన సోమగాని నీలమ్మ హత్య జరిగిన స్థలాన్ని బుధవారం ట్రైన్ ఐపీఎస్ రాజేష్‌మీనన్ పరిశీలించారు.తెలగరామయ్య గూడెంలో ఈ నెల రెండో తేదీ న సోమగాని. నీలమ్మ అనుమానాస్పద స్థితిలో మృతి చెందగా నేరేడుచర్ల ఎస్సై పి.పరమేష్ కుటుంబ సభ్యులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు విచారణ చేపట్టారు.ఈ క్రమంలో జాగిలాలను క్లూస్‌టీం రంగంలోకి దింపి విచారణ చేపట్టగా అది హత్యగా నిర్ధారించినట్లు తెలుస్తుంది. బుధవారం సంఘటనాస్థలాన్ని ట్రైనీ ఐపీఎస్ రాజేష్ మీనన్ పరిశీలించి సీఐ రామ లింగారెడ్డికి, ఎస్సై పరమేశ్వర్‌కు తగిన సూచనలు చేశారు.



మహారాజశ్రీ సీనియర్ సివిల్ జడ్జి మిర్యాలగూడ గారి కోర్టులో
O.S No: 28 of 2023

మధ్యన:
మహ్మద్ హైమద్ పాషా .....వాది
మరియు
1. గుండెబోయిన పద్మ
2. నామ రవిందర్ .....ప్రతివాదులు
To,
గుండెబోయిన పద్మ భర్త: తిరుమలబాబు, వయస్సు: 48 సం॥లు, వృత్తి: గృహిణి, R/o: H.No. 24-18, నెహ్రూనగర్, ప్రస్తుత నివాసం: జలందర్‌రెడ్డి వార్డు కౌన్సిల్ ఇంటిలో చైతన్యనగర్ కాలని, మిర్యాలగూడ టౌన్, నల్గొండ జిల్లా.

పైన తెలిపిన వాది, ప్రతివాదులపై ఇంటి నెం. 24-18, నెహ్రూనగర్, మిర్యాలగూడ టౌన్, మరియు దీని హద్దులు తూర్పు: రోడ్డు, పడమర: రోడ్డు, ఉత్తరం: సక్కా తిరుపతమ్మ ఇల్లు, దక్షణం: రోడ్డుకు సంబందించిన రిజిస్టర్డ్ సేల్ డాక్యుమెంట్ నెం. 5093 of 2021 dated 17-06-2021 అనునది వాదికి చెల్లదని ప్రకటించమని పైకోర్టు వారి యెదుట దావా వేసినారు. కాని దావా కి సంబందించిన సమన్లు మొదటి ప్రతివాది అయిన గుండెబోయిన పద్మ సమన్లు ముట్టకుండా ప్రయత్నం చేస్తున్నది. కావున పైన పేర్కొన్న ప్రతివాది **తేది: 24-01-2024 నాడు ఉదయం 10:30 గం॥ల సమయంలో** స్వయంగా గాని, న్యాయవాది ద్వారా గాని కోర్టులో హాజరై వారి యొక్క జవాబు పత్రంను వ్రాతపూర్వకంగా తెలుపగలరు. లేనియడల కోర్టువారు వారికి పరోక్షంగా తదుపరి చర్యలు తీసుకొనబడును.

//కోర్టు వారి అనుమతితో//

ఇట్లు
మైసం మహేష్
అనంతుల గంగా భవాని
న్యాయవాదులు
సెల్: 9490566975, 8309372699

మహారాజశ్రీ ప్రిన్సిపల్ ప్రథమశ్రేణి న్యాయమూర్తి మిర్యాలగూడ గిరి కోర్టులో
O.S No: 324 of 2023

మధ్యన:
కొడవటికంటి రుక్మిణి మరియు వగైరా
.....వాదులు
మరియు
1. తహసీల్దార్ మిర్యాలగూడ, మరియు ఇతరులు
.....ప్రతివాదులు

సమస్త ప్రజానికానికి తెలియజేయునది ఏమనగా!

పైన తెలిపిన మొదటి వాది భర్త, రెండవ వాది తండ్రైన కొడవటికంటి వెంకటేశ్వర్లు తండ్రి: తంబాచార్యాలు మరణించినందున మొదటి, రెండవ వాదులు అతని వారసులుగా ప్రకటించవలసిందిగా వారసత్వ దృవీకరణ పత్రం కొరకు పై కోర్టు వారి ఎదుట దావా వేసినారు. కావున ఎవరికైనా అభ్యంతరములు ఉన్నచో పై కోర్టు వారి ఎదుట **తేది: 24-01-2024 రోజున ఉదయం 10:30 ని॥లకు హాజరు కాగలరు.** లేనిచో చట్ట ప్రకారము తీర్పు చెప్పబడును.

//కోర్టు వారి అనుమతితో//

ఇట్లు
మైసం మహేష్
అనంతుల గంగా భవాని
న్యాయవాదులు
సెల్: 9490566975, 8309372699

పకడ్బందీగా ప్రజాపాలన దరఖాస్తుల డేటా ఎంట్రీ

నవతెలంగాణ-మర్రిగూడ



జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు తాసిల్దార్, ఎంపీడీవో ఆధ్వర్యంలో మొత్తం 20 మంది ఆపరేటర్లతో పకడ్బందీగా ప్రజాపాలన దరఖాస్తులకు డేటా ఎంట్రీ ప్రాసెసింగ్ జరుగుతుందని బుధవారం తహశీల్దార్ బక్క శ్రీనివాసులు తెలిపారు. మొత్తం మండల వ్యాప్తంగా 18 గ్రామపంచాయతీలలో 13,285 దరఖాస్తులను స్వీకరించగా, జనవరి 6 నుండి 10 వ తేదీ వరకు 6,300 దరఖాస్తులను అప్లోడ్ చేశామని అన్నారు. ఈ నెల 17 వరకు మిగిలిన దరఖాస్తులకు డేటా ఎంట్రీ ప్రాసెసింగ్ పూర్తి చేస్తామని తెలియజేశారు.



రోడ్డు ప్రమాద బాధితునికి ఆర్థిక సాయం

నవతెలంగాణ-చిట్యాలటౌన్

చిట్యాల మండలం చిన్నకాపర్తి గ్రామానికి చెందిన శ్రీ రామాంజనేయ లారీ డ్రైవర్ అసోసియేషన్ సభ్యుడైన రాధారపు వెంకన్న రోడ్డు ప్రమాదంలో గాయపడి ఇంటివద్ద విశ్రాంతి తీసుకుంటుండగా బుధవారం అసోసియేషన్ బాధ్యులు వెళ్ళి పరామర్శించారు. అసోసియేషన్ తరపున పదివేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షుడు లోడే సత్యనారాయణ, ఉపాధ్యక్షుడు పాలకూరి రాకేష్, మెట్టు నాగ శంకర్, నందిపాటి మహేష్, వీరమల్ల బాలరాజు, లోడే రవితేజ, పాలకూరి రాము, ఆవుల వేణు, మెట్టు నరేష్, పాల్గొన్నారు.



వాసవి క్లబ్ నూతన కార్యవర్గం ఎన్నిక

నవతెలంగాణ-చిట్యాలటౌన్

చిట్యాల వాసవి క్లబ్ లెజెండ్, వాసవి వనిత క్లబ్ నూతన కార్యవర్గాలను బుధవారం ఎన్నుకున్నారు. అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులుగా ప్రొద్దుటూరు శ్రీనివాస్, మేడిశెట్టి ఉమాశంకర్, కోశాధికారిగా ఇమ్మడి వెంకటేశ్వర్లు, వనిత క్లబ్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులుగా వనమా హైమావతి, వనమా మౌనిక, కోశాధికారిగా పోలా సరితలను ఎన్నుకున్నారు. ఈ మేరకు వారికి వాసవీ క్లబ్ ఇంటర్నేషనల్ ప్రోగ్రాం కోఆర్డినేటర్ వీరెళ్లి సతీష్, జోన్ చైర్మన్ గుండా శ్రీధర్ లు నూతన బాధ్యులకు నియామక పత్రలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం జిల్లా అధ్యక్షుడు వనమా వెంకటేశ్వర్లు, కనకదుర్గ దేవాలయ చైర్మన్ శీలా సత్యనారాయణ, వాసవీ క్లబ్ మాజీ ఆర్ సి బుస్సా శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



అవకాశం వస్తే పార్లమెంట్ బరిలో ఉంటా

- పనన్ మోటార్స్ మేనేజింగ్ డైరెక్టర్ కోమటిరెడ్డి చంద్ర పవన్ రెడ్డి

నవతెలంగాణ-నల్గొండటౌన్

తనకు అవకాశం వస్తే వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో పోటీ చేయడానికి సిద్ధంగా ఉన్నానని పనన్ మోటార్స్ మేనేజింగ్ డైరెక్టర్ కోమటిరెడ్డి చంద్ర పవన్ రెడ్డి తెలిపారు. పవన్ మోటార్స్ కార్ల అమ్మకాలలో రికార్డు బ్రేకింగ్ సాధించడం పట్ల బుధవారం జిల్లా కేంద్రంలోని చర్లపల్లి పవన్ మోటార్ షోరూమ్‌లో సిబ్బందితో కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. నల్లగొండ జిల్లాలో మారుతి సుజికి పవన్ మోటార్స్ 2023లో డిసెంబర్ ఒకే నెలలో 400 కార్లు అమ్మి రికార్డు బ్రేక్ సాధించినందుకు సిబ్బందిని అభినందించారు. ఇప్పటివరకు పవన్ మోటర్ షోరూమ్‌లలో వెయ్యి మంది నిరుద్యోగులకు ఉపాధి కల్పించినట్లు పేర్కొన్నారు. త్వరలో మరిన్ని నూతన షో రూములు ఏర్పాటు చేసి మరో వెయ్యి మంది నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు కల్పిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిహెచ్ఓ. రవిరెడ్డి, య కీర్తిరెడ్డి, పవన్ మోటార్స్ ఉద్యోగులు పాల్గొన్నారు.

కలెక్టర్‌ను కలిసిన టీఎన్జీఓస్ నాయకులు

నవతెలంగాణ-నల్గొండ కలెక్టరేట్



నూతనంగా జిల్లా కలెక్టర్‌గా బాధ్యతలు తీసుకున్న హరిచందన దాసరిని టీఎన్జీఓఎస్ నాయకులు ఆ సంఘం జిల్లా అధ్యక్షులు శ్రవణ్ కుమార్ ఆధ్వర్యంలో బుధవారం కలిశారు. మొక్కను అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. కలెక్టర్‌ను కలిసిన వారిలో టీఎన్జీవోఎస్ జిల్లా కార్యదర్శి కాంచనపల్లి కిరణ్ కుమార్, రాష్ట్ర ఉపాధ్యక్షులు చేపూరి నరసింహ చారి, వెల్లంకి మాధవి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నాగిళ్ల మురళి,జిల్లా సహాధ్యక్షులు కే. దయాకర్ రావు, జిల్లా కోశాధికారి మేడి జయరావ్, జిల్లా మహిళా సహాయ కార్యదర్శి తిరునగరి రమాదేవి, ఉమెన్స్ సెక్రెటరీ డి. లక్ష్మి, జిల్లా సహాయ కార్యదర్శి వి. భాస్కర్ జిల్లా ఉపాధ్యక్షులు డిఐ రాజు, మునుగోడు యూనిట్ అధ్యక్షులు పి. వెంకటరెడ్డి, పశుసంవర్ధక శాఖ ఎంప్లాయిస్ అధ్యక్షుడు సైదులు నాయక్,పంచాయతీ సెక్రెటరీల జిల్లా అధ్యక్షులు యం డి. షఫీ,పట్టణ అధ్యక్షులు ఆకునూరి లక్ష్మయ్య, సహాధ్యక్షులు రేణుక, కొండమల్లేపల్లి యూనిట్ అధ్యక్షులు కత్తుల మనోజ్, ప్రదీప్,జిల్లా ఉపాధ్యక్షులు జే శేఖర్ రెడ్డి, భీమనపల్లి దుర్గయ్య, పేరం వెంకటయ్య, ఎస్ కె. వహీద్ తదితరులు పాల్గొన్నారు.

సుధా బ్యాంక్ ఖాతాదారుల ఆత్మీయ సమ్మేళనం



నవతెలంగాణ-నకిరేకల్

సుధా బ్యాంక్ ఖాతాదారుల ఆత్మీయ సమ్మేళనం స్థానిక గీతా మందిరం ఫంక్షన్ హాల్ లో బుధవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బ్యాంక్ చైర్మన్ మహదేవ్ విచ్చేసి మాట్లాడారు. సుధా బ్యాంక్ ఖాతాదారుల నమ్మకం, ఆదరణతో నకిరేకల్ బ్రాంచ్ లాభాల బాటలో పయనిస్తున్నదని తెలిపారు. బ్యాంకు ఎండి పెద్దిరెడ్డి గణేష్ అధ్యక్షత వహించి బ్యాంకు సేవలు ఏటీఎం, యూపీఐ సేవలను అందరికీ అందుబాటులో తీసుకురావడం జరిగిందని తెలిపారు. నకిరేకల్ వ్యాపారస్తులు సుధా బ్యాంకు లో ఖాతా తెరిచి యుపిఐ సేవలను వినియోగించుకోవాల్సిందిగా కోరారు. ఈ కార్యక్రమంలో బ్యాంకు డైరెక్టర్లు కక్కిరేణి చంద్రశేఖర్, బోనగిరి భాస్కర్, కమలేకర్ శంకర్ లాల్, పట్టణ ప్రముఖులు, బ్యాంకు ఖాతాదారులు కొండ శ్రీను, దామరాజు సూర్య కుమార్, చేతరాజు వెంకటేశ్వర్లు , పసల మరియదాస్, బ్యాంక్ మేనేజర్, సిబ్బంది పాల్గొన్నారు.



ప్రజాపక్షం నూతన క్యాలెండర్ ఆవిష్కరణ

నవతెలంగాణ-మర్రిగూడ

మండల కేంద్రంలోని స్థానిక పోలీస్ స్టేషన్లో బుధవారం ఎస్సై కే.రంగారెడ్డి ప్రజా పక్షం తెలుగు దినపత్రిక నూతన క్యాలెండర్ ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పత్రికలు ప్రజలకు ప్రభుత్వానికి వారధిగా పనిచేయాలని అన్నారు.ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి ఈదుల బిక్షం రెడ్డి,సహాయ కార్యదర్శి బూడిద సురేష్,రఘుమయ్య,రమేష్,రజాక్ పోలీస్ సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.

ఆర్థిక సహాయం అందజేత

నవతెలంగాణ- చిట్యాల టౌన్

చిట్యాల మండలం నేరడ గ్రామంలో గుండె మల్లయ్య అనారోగ్య రీత్యా బుధవారం చనిపోవడం జరిగింది. వారి కుటుంబసభ్యులను సర్పంచ్ దుబ్బాక శోభా వెంకట్ రెడ్డి , దుబ్బాక అమరేందర్ రెడ్డి పదివేల రూపాయలు వారి కుటుంబసభ్యులకు ఆర్థిక సాయం ఇవ్వడం జరిగింది. వారిని పరామర్శించిన వారిలో ఉపసర్పంచ్ వడ్డగాని నరసింహ గౌడ్ , వర్కాల గాలిప్, మిర్యాల మహేందర్, మిరియాల నరేష్ నేత ,ముశం శ్రీను ,వడ్డగాని రమేష్ తదితరులు పాల్గొనడం జరిగింది.

ఫీల్డ్ అసిస్టెంట్‌ల నూతన కార్యవర్గం

నవ తెలంగాణ-కట్టంగూర్



ఉపాధి హామీ పథకం క్షేత్ర సహాయకుల సంఘం నూతన కమిటీని బుధవారం మండలం కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఎన్నుకున్నారు. ఎంపీడీవో పోరెళ్ళ సునీత, ఏపీవో కడెం రామ్మోహన్ సమక్షంలో జరిగిన సమావేశంలో అధ్యక్షునిగా ఈదులూరు గ్రామానికి చెందిన ఫీల్డ్ అసిస్టెంట్ దాసరి యాదగిరిని అధ్యక్షుడుగా,కట్టంగూర్ ఫీల్డ్ అసిస్టెంట్ పొడిచేటి నిర్మల ఉపాధ్యక్షురాలుగా,ఐటి పాముల ఫీల్డ్ అసిస్టెంట్ తాటిపాముల లక్ష్మణ్ ను ప్రధాన కార్యదర్శిగా, ఊట్కూరి సతీష్ ను సహాయ కార్యదర్శిగా గద్దపాటి స్వాతిని కోశాధికారి ఎన్నుకున్నారు.

నేడు కళ్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కుల పంపిణీ

నవతెలంగాణ-చిట్యాలటౌన్

చిట్యాల పట్టణంలోని ముప్ప మల్లారెడ్డి ఫంక్షన్ హాల్‌లో ఈనెల 11న చిట్యాల మండలంలోని కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ లబ్ధిదారులకు చెక్కులను పంపిణీ చేయడం జరుగుతుందని చిట్యాల తహసీల్దారు దశరథ నాయక్ తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం హాజరై లబ్ధిదారులకు చెక్కులను అందజేస్తారని అన్నారు.